మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK
M.Sc B.Ed
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp :9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి

మనం
జనంకోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
05 గురువారం ఫిబ్రవరి 2026 పేజీలు:8

# సింహాచలం ఈవోగా జె వెంకటరావు



**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి:** సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఈవోగా సీనియర్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ జె. వెంకటరావును ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం కాకినాడ జిల్లా రెవెన్యూ ఆఫీసర్‌గా ఉన్న ఆయన సేవలను రెవెన్యూ (ఎండోమెంట్స్) శాఖకు అప్పగిస్తూ, తొలుత ఒక సంవత్సరం కాలానికి ఈ బాధ్యతలు అప్పగించింది.అదే సమయంలో అనంతపురం జిల్లా కేఆర్‌ఆర్‌సీలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న డి. తిప్పే నాయక్ ను కాకినాడ జిల్లా రెవెన్యూ ఆఫీసర్ (డీఆర్‌ఓ)గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# స్వదేశీ ఉత్పత్తికే ప్రాధాన్యం

- ప్రపంచంలో మూడోస్థానమే లక్ష్యం
- కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు



**మనం న్యూస్ ఢిల్లీ:** ఢిల్లీలోని తన కార్యాలయంలో డ్రోన్ల పరిశోధన మరియు విడిభాగాల తయారీ పురోగతిని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సమీక్షించారు. ఈ సమీక్షలో డ్రోన్ ఆర్&డి (రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్), విడిభాగాల తయారీలో సాంకేతిక పురోగతి, సవాళ్లు, అవకాశాలపై వివరణాత్మక చర్చ జరిగింది. ఇదే సంద ర్భంలో పలు కీలక సూచనలను రామ్మోహన్ నాయుడు చేశారు. 2030 నాటికి ప్రపంచంలో మూడవ అతిపెద్ద డ్రోన్ మార్కెట్‌గా భారత్‌ను తయారు చేయాలనే లక్ష్యంతో స్వదేశీ డ్రోన్ తయారీకి ప్రత్యేక దృష్టి పెట్టినట్టు అయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు 'మేక్ ఇన్ ఇండియా' మిషన్‌లో భాగంగా స్వదేశీ డ్రోన్ ఆవిష్కరణలకు, తయారీకి అందరూ కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్వదేశీ డ్రోన్ సాంకేతికతలపై పెట్టుబడులు సులభతరం చేయడానికి మంత్రిత్వ శాఖలతో కలిసి ఇప్పటికే చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు.

# అవగాహనతో క్యాన్సర్‌ను అడ్డుకుందాం

- మంచి ఆహార నియమాలతో ఆరోగ్యాన్ని పెంపొందించుకుందా
- ఎమ్మెల్యే గొండు శంకర్



**మనం న్యూస్ శ్రీకాకుళం:** ముందస్తు అవగాహన ద్వారా క్యాన్సర్ ను జయించవచ్చని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం నగరంలో బుధవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీలు జేమ్స్, కిమ్స్ సంస్థ నిర్వహించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి అవగాహన ర్యాలీ ప్రారంభించిన శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ, ప్రాణాంతకరమైన క్యాన్సర్ వ్యాధిని ముందస్తుగా మేల్కొని పరిశీలన నిర్వహించి నివారణ చికిత్సను ప్రారంభిస్తే త్వరగా కోలుకోవచ్చని అన్నారు. ఆరోగ్యకరమైన ఆహార నియమాలు పాటిస్తూ పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని తెలిపారు. తొందరగా ప్రాథమిక స్థాయిలో క్యాన్సర్ గుర్తించినప్పుడు నివారణ చేయొచ్చని, ముందస్తు వైద్య పరీక్షలు నిర్వహించి క్యాన్సర్‌ను జయించవచ్చని, ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన ఆహార నియమాలు పాటిస్తూ క్యాన్సర్ ను తరిమి కొడదామని పిలుపునిచ్చారు. క్యాన్సర్ లక్షణాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. వైద్యులు, పట్టణ ప్రముఖులు, కూటమి నాయకులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

## జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**విజయనగరం మనం న్యూస్ ఫిబ్రవరి04 :** పదవ తరగతి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించి ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా విద్యార్థులను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి ఉపాధ్యాయులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ పూసపాటిరేగ మండలంలో విస్తృతంగా పర్యటించి వివిధ ప్రభుత్వ సంస్థలు, సేవా కేంద్రాల పనితీరును పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో అందుతున్న సేవలు, మౌలిక సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాల అమలుపై ఆరా తీసిన కలెక్టర్ పలు సూచనలు చేశారు.ముందుగా పూసపాటిరేగలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్10వ తరగతి పరీక్షలకు సంబంధించి రూపొందించిన యాక్షన్ ప్లాన్‌ను 10వ తరగతి ఉపాధ్యాయులతో కలిసి సమీక్షించి, విద్యార్థుల ఫలితాల మెరుగుదలపై దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలలో అమలవుతున్న ఆహార మెనూను పరిశీలించి, నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.టాయిలెట్లు, భవనాల పరిశుభ్రత, మౌలిక వసతుల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అనంతరం అదే మండలం కుమిలి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ నెం.5ను సందర్శించారు. చిన్నారుల బరువుల నమోదు, అందిస్తున్న పౌష్టికాహార మెనూ,పిల్లల గ్రోత్ చార్టుల నిర్వహణను పరిశీలించి, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం నిర్దేశించిన పోషకాహారం తప్పనిసరిగా అందేలా చూడాలని ఆదేశించారు. అనంతరం కుమిలి గ్రామ సచివాలయంను సందర్శించిన కలెక్టర్, సిబ్బంది అటెండెన్స్, హౌస్ హోల్డ్ సర్వే పురోగతి, గ్రామ సచివాలయం ద్వారా అందుతున్న ప్రభుత్వ సేవల అమలు తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ప్రజలకు సేవలు అందజేయడలో జాప్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు. అదేవిధంగా, కుమిలి గ్రామంలోని వెల్‌నెస్ సెంటర్ను సందర్శించిన కలెక్టర్, ఇమ్యునైజేషన్ కార్యక్రమాల అమలు,హై రిస్క్ యాంటినేటల్ కేసుల గుర్తింపు, ఫాలోఅప్ తదితర అంశాలపై వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు సకాలంలో వైద్య సేవలు అందించి, మాతా-శిశు మరణాల నివారణకు కృషి చేయాలని సూచించారు.

# రేబీస్ లక్షణాలతో బాలుడి మృతి

**మనం న్యూస్ బొబ్బిలి:** బొబ్బిలి మండలం దిబ్బగుడివలసలో రేబీస్ లక్షణాలతో తొమ్మిదేళ్ల రామవరపు రమణ మృతి చెందాడు. జనవరి 8న పిచ్చికుక్క ఇద్దరిని కరవడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందారు. రమణను తీవ్రంగా గాయపరచడంతో రేబీస్ లక్షణాలు కనిపించాయి. దీంతో కేజీహెచ్‌లో చేర్చగా.. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. కుమారుడి మృతితో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు.

# జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఉద్యోగాలకు 9న రాత పరీక్ష




**విజయనగరం ( భారత్ ఎక్స్ ప్రెస్ ) ఫిబ్రవరి 04 :** జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ (ఙూూా)లో ఖాళీగా ఉన్న రికార్డ్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ మరియు ఫ్రంట్ ఆఫీస్ కో-ఆర్డినేటర్ పోస్టుల భర్తీకి ఈ నెల 9వ తేదీన రాత పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి మరియు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షులు ఎం. బబిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు విజయనగరం కోటలోని మోతీ మహల్, ఎం.ఆర్. కాలేజీ (అటానమస్) వేదికగా జరుగుతాయని పేర్కొన్నారు.?షెడ్యూల్ ప్రకారం.. రికార్డ్ అసిస్టెంట్ పోస్టుకు ఉదయం 10:00 నుండి 11:30 గంటల వరకు, డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుకు మధ్యాహ్నం 1:00 నుండి 2:00 గంటల వరకు, మరియు ఫ్రంట్ ఆఫీస్ కో-ఆర్డినేటర్ పోస్టుకు మధ్యాహ్నం 3:00 నుండి సాయంత్రం 4:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించబడతాయి. దరఖాస్తుతో పాటు స్టాంపులు అంటించిన కవర్లు పంపిన అభ్యర్థులకు హాల్ టిక్కెట్లను రిజిస్టర్ పోస్ట్ ద్వారా ఇప్పటికే పంపడం జరిగిందని, అవి అందని వారు జిల్లా కోర్టు అధికారిక వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. హాల్ టిక్కెట్లపై ఫోటో అటెస్టేషన్ లేని వారు వెంటనే గెజిటెడ్ అధికారితో ధ్రువీకరణ చేయించుకోవాలని, అభ్యర్థులు పరీక్షా సమయానికి కనీసం గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# గ్లోబల్ యానిమే ఐకాన్ నరుటోతో చేతులు కలిపిన బ్రిటానియా ట్రీట్ క్రీమ్ వేఫర్స్




విశాఖపట్నం మనం న్యూస్ : బ్రిటానియా ట్రీట్ క్రీమ్ వేఫర్స్ దాని గ్లోబల్ అనిమే ఐకాన్, నరుటో కోసం సోనీ యాయ్ తో సహకారాన్ని ప్రకటించింది. ఈ భాగస్వామ్యం నరుటో యూనివర్స్ నుంచి ప్రేరణ పొందిన ప్రత్యేక ఎడిషన్ ప్యాక్‌లను పరిచయం చేస్తుంది. బ్రిటానియాను భారతదేశంలో ఫ్రాంచైజీతో భాగస్వామిగా చేసిన మొదటి ఎఫ్ ఎంసీజీ బ్రాండ్‌లలో ఒకటిగా మార్చిందని ఈ సందర్భంగా బ్రిటానియా మార్కెటింగ్ జనరల్ మేనేజర్ సిద్ధార్థ్ గుప్తా అన్నారు. భారతదేశంలోని యువ వినియోగదారులలో యానిమే బలమైన సాంస్కృతిక ప్రభావంగా ఉద్భవించిందని, ఇక్కడ నరుటో అత్యంత గుర్తింపు పొందిన మరియు ప్రియమైన ఫ్రాంచైజీలలో ఒకటి అన్నారు. ఈ ప్రత్యేక సహకారం ద్వారా నరుటో ప్రపంచాన్ని మా వినియోగదారులకు అందించడానికి అభిమానులు నరుటో యూనివర్స్‌తో గేమిఫైడ్ ఫార్మాట్‌లో సంభాషించడానికి వీలు కల్పిస్తుందన్నారు. బ్రిటానియాలో వినియోగదారులతో అర్థవంతమైన మరియు సాంస్కృతికంగా సంబంధిత సంబంధాలను నిర్మించే ఎంగేజ్ మెంట్ యొక్క వినూత్న మార్గాలను మేము అన్వేషిస్తూనే ఉన్నామని చెప్పారు. సోనీ వైఏవై మార్కెటింగ్ హెడ్ సుజోయ్ రాయ్ బర్ధన్ మాట్లాడుతూ, "యానిమే భారతదేశంలో ప్రధాన స్రవంతి సాంస్కృతిక శక్తిగా పరిణామం చెందిందని, నరుటో వంటి ఫ్రాంచైజీలు లోతైన, బహుళ-తరాల అభిమానులను నిర్మిస్తున్నాయన్నారు. ఇలాంటి సహకారాలు బ్రాండ్‌లు ఆ సాంస్కృతిక ఊపును ఉపయోగించుకోవడానికి మరియు అనుభవ పూర్వకంగా కూడా అర్థవంతమైన మార్గాల్లో కొత్త ప్రేక్షకులను నిమగ్నం చేయడానికి అనుమతిస్తాయి." అని అన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపు

**కార్మిక సంఘాల పిలుపు మేరకు 2026 ఫిబ్రవరి 12 వ తేదీన జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఎంజిఎన్ఆర్జి ని యదాతథంగా కొనసాగించడం, ఏపీఏలకు కనీస వేతనం చెల్లించాలని, మ్యాన్ డేస్ రద్దు చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్ల పరిష్కారానికై ఈ సమ్మెలో ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొంటున్నామని పాడేరు ఎపిఓ వెంకటరమణ కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది**



కేంద్ర ప్రభుత్వం కార్మిక సంస్కరణల పేరుతో తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ ను 2026 ఫిబ్రవరి 12 నుండి దేశవ్యాప్తంగా అమలు చేయడానికి ఉత్తర్వులు జారీ చేసింది. కార్మికుల ప్రయోజనాలకు ఈ లేబర్ కోడ్స్ విఘాతం కలిగించి పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్లకు లాభం చేకూరుస్థాయి. కార్మికులు బేరసరాలాడే శక్తిని నిర్వీర్యం చేయడం, యూనియన్ పెట్టుకునే హక్కును, సమ్మె హక్కును నిరాకరిస్తున్నాయి. పని గంటల పెంపు, మహిళలతో షిఫ్టు పద్ధతిలలో పనిచేయాలని, విధానాలు కార్మికుల పోరాడి సాధించుకున్నటువంటి చట్టబద్ధమైన హక్కులను నిరాకరిస్తున్నాయి. కోట్లాదిమంది కార్మికులను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ కు మన రాష్ట్రంలోని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం బలపరుస్తూ ఉన్నది. కాగా కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తూట్లు పొడుస్తూ విబిజి రాంజీ పథకంగా మార్చడం ప్రజా వ్యతిరేకమైన చర్య. ప్రభుత్వం వెంటనే స్పందించి విబిజీ రాంజీ పథకాన్ని రద్దు చేసి ఎంజిఎన్ఆర్ఈజీ పథకాన్ని యధాతథంగా కొనసాగించాలి. దశాబ్దాల తరబడి పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను కనీస వేతనాలు అమలు చేయడం లేదు. ప్రభుత్వం పథకాలనన్నింటికీ ఎఫ్ ఏ లతో వెట్టి చాకిరి చేస్తున్నారు తప్ప కనీస వేతనం అమలు చేయడం లేదు. నెలకు కేవలం . 5700 రూపాయలు. మాత్రమే వేతనం చెల్లిస్తున్నారు. గత ఎనిమిదేళ్లుగా వేతనాలు కూడా పెంచలేదు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా వేలాదిమంది ఎఫ్ ఏ లను రాజకీయ కారణాలతో ఉద్యోగాల నుండి తొలగిస్తున్నారు. నిత్యం అభద్రతతో ఎపిఎలు బ్రతకవలసి వస్తుంది. ఈ నేపథ్యంలో 2026 ఫిబ్రవరి 12 తేదీ లేబర్ కోడ్స్ రద్దు కోసం సిఐటియు తదితర కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న దేశవ్యాప్త సమ్మె ఒకరోజు సమ్మెలో, సమ్మెలో ఎంజిఎన్ఆర్ఇజి పథకాన్ని కొనసాగించడం, ఎఫ్ఏ లకు కనీస వేతనం 26000 రూపాయలు చెల్లించాలని, మెన్ డేస్ రద్దుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, పట్టణ ప్రాంతంలో ఉపాధి హామీ పథకాన్ని వర్తింప చేయాలని, అర్హులైన వ్యక్తిలకు టిఏ కంప్యూటర్ ఆపరేటర్ తదితర ప్రమోషన్లు కల్పించాలని, ఉపాధి కూలీలకు పని దినాలు 200 రోజులు పెంచాలని యంత్రాల వినియోగం నిషేధించాలని, కూలీలకు వేతనం రోజుకు 600 రూపాయలు చెల్లించాలని మొదలగు డిమాండ్ సాధన కోసం సమ్మెలో పాల్గొంటున్నాం .ఈ కార్యక్రమంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ డివిజన్ బడి అధ్యక్షులు వి .కోటేశ్వరావు, పాడేరు మండల మండల బడి అధ్యక్షులు ఖ. శంకరరావు,బి.సీమహచలం, ముత్య కొండమ్మ,కాంతరం,నీలకంఠం తదితరులు పాల్గొన్నారు ...

# సచివాలయంలో సిగ్నల్ సమస్య పరిష్కారం చేయాలి



**అల్లూరి జిల్లా పాడేరు మనం ప్రతినిధి ఫిబ్రవరి 4:** పాడేరు మండలం డోకులూరు సచివాలయం పరిధిలో సిపిఎం పార్టీ బృందం పర్యటించడం జరిగింది. డోకులూరు సచివాలయ పరిధిలో సుమారుగా 32 గ్రామాలు ఉన్నాయి. అందులో మూడు పంచాయతీ ప్రజలు సర్వే సంబంధించి పుట్టిన తేది సర్టిఫికెట్, మ్యారేజ్ సర్టిఫికెట్లు, రేషన్ కార్డులు, ఉపాధి హామీ డింగులు హౌస్ మేపింగ్ వన్ బి ఫ్యామిలీసర్టిఫికెట్లు అగ్రికల్చర్ సంబంధించి( ఈ కేవైసీ) అనేకమైన సమస్యలపై గ్రామ సచివాలయంలో వెళ్ళినప్పుడు బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ లేకపోవడం వలన సర్వర్ పంచకపోవడంతో సచివాలయం సంబంధించి 32 గ్రామాల ప్రజలు రోజు పనులు మానుకొని వెళ్లి నా ఆ యొక్క పని జరగకపోవడంతో అనేక ఇబ్బందులు గురవుతున్నారు. కావున మరియు హైస్కూల్ ఒకటి ఉంది ఎలిమెంటరీ స్కూల్ ఉంది అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి సిగ్నల్ లేకపోవడం వలన చాలా ఇబ్బందులు గురవుతున్నారు కావున అధికారులు దీన్ని స్పందించి పూర్తిస్థాయిగా సిగ్నల్ ఉండేలా చేయాలని డోకులూరు గ్రామపంచాయతీ పీస కమిటీ ఉపాధ్యక్షులు కూడా కృష్ణారావు సోమేలిచిట్టిబాబు కార్యదర్శులు వర్మ మచ్చలింగం కామేశ్వరరావు అలాగే డోకులూరు గ్రామ ప్రజలు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# అగ్నిప్రమాదంలో తాటాకు ఇల్లు కాలి బూడిద...

## ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్న బాధిత కుటుంబం





**మనం న్యూస్ మారేడుమిల్లి :** పోల్లవరం జిల్లా మారేడుమిల్లి మండలం సున్నంపాడు పంచాయతీ పరిధిలోని రామన్నవలస గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదం గిరిజన కుటుంబాన్ని రోడ్డున పడేలా చేసింది.. మంగళవారం అర్ధరాత్రి సమయంలో గ్రామానికి చెందిన సూంట్రూ బంగారయ్య తాటాకు ఇంట్లో నిప్పురవ్వ అంటుకోవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది..ఈ ప్రమాదంలో బంగారయ్య కుటుంబ సభ్యులు ప్రాణాలతో బయటపడినప్పటికీ, ఇంట్లో ఉన్న బియ్యం, బట్టలు, ఆధార్ కార్డులు, సహా అన్ని నిత్యవసర వస్తువులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి.. తలదాచుకునే గూడు లేక, కనీస అవసరాలూ లేక బాధిత కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది..అయితే ఇంతటి విషాద ఘటన జరిగినప్పటికీ ప్రభుత్వ అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గానీ ఇప్పటివరకు స్పందించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి అగ్నిప్రమాద బాధితులకు నష్టపరిహారం, తాత్కాలిక నివాస సదుపాయం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.. బాధితుడు బంగారయ్య తన కుటుంబాన్ని ఆదుకోవాలని అధికారులను కన్నీళ్లతో వేడుకుంటున్నాడు..ఇదిలా ఉండగా మానవతా దృక్పథంతో తూర్రురు గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు, గ్రామస్తులు ముందుకు వచ్చి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు.. ఉపాధ్యాయులు కె నాగేంద్ర, బి.సుధాకర్, పి.లింగా రెడ్డి బాధిత కుటుంబానికి బియ్యం బస్తా, కూరగాయలు, నిత్యవసర వస్తువులు, దుప్పట్లు, ప్లేట్లు అందజేశారు .అదేవిదంగా గ్రామస్తులు బియ్యం, ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సహాయ కార్యక్రమంలో పేసా అధ్యక్షుడు చెదలు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు..

# జాతీయ క్యాన్సర్ అవగాహనా దినోత్సవం




**గొలుగొండ ఫిబ్రవరి 4మనం న్యూస్:** గొలుగొండ మండలం గొలుగొండ పీహెచ్‌సీ వద్ద జాతీయ క్యాన్సర్ అవగాహనా దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైద్యాధికారులు డాక్టర్ శ్యామ్ కూమార్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యామ్ కూమార్ మాట్లాడుతూ, క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స విజయవంతం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు అలాగే పొగాకు వినియోగాన్ని పూర్తిగా మానేయడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, నిత్యం శారీరక వ్యాయామం చేయడం ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్‌కు మాతృవియోగం



**ఆనందపురం. మనం న్యూస్. ఫిబ్రవరి 4 :** మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్, సీనియర్ నాయకుడు బంటుబిల్లి మణిశంకర్ నాయుడు మాతృమూర్తి సత్యవతి స్వర్గస్తులయ్యారు. వృద్ధాప్య సమస్యలతో కొంతకాలంగా అస్వస్థతతో ఉండగా తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ విషాద వార్త తెలిసిన వెంటనే బంధుమిత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభిమానులు కుటుంబానికి సంతాపం తెలియజేశారు. మృతదేహానికి సాయంత్రం భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం గొట్టిపల్లి కల్లాల్లో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు.

# 'విశాఖ స్టీల్‌పై కేంద్ర దృక్పథం మారింది'



**విశాఖ మనం న్యూస్. ఫిబ్రవరి 4 :** విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కేంద్ర ప్రభుత్వ దృక్పథం అనుకూలంగా ఉందని స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ తెలిపారు. అధికారులు, కార్మికులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. RINLకి ఇంకా దేశవ్యాప్తంగా బ్రాండ్ విలువ ఉందన్నారు. రుణాల వడ్డీ 14-8.9% తగ్గిందని, ఉత్పత్తి ఖర్చులు మరింత తగ్గించే అవకాశం ఉందన్నారు. 2 నెలల్లో ఆర్థిక, వ్యక్తిగత సమస్యలు పరిష్కరిస్తామని జవీణ మణీష్ రాజ్ గుప్తా పేర్కొన్నారు.

# జీ రామ్‌జీ ఉపాధి పథకం పై విష ప్రచారం నమ్మొద్దు : బీజేపీ

**ఆనందపురం. మనం న్యూస్. ఫిబ్రవరి 4:** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యులు సంఘం మరియు కారుణ్య క్యాన్సర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వేముల వలస శ్రీ సత్య సాయి ఒకేషనల్ కాలేజ్ లో క్యాన్సర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రముఖ రేడియేషన్ అంకలజిస్ట్,గ్లోబల్ క్యాన్సర్ ఆసుపత్రి అధినేత డాక్టర్ నవ్య మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో క్యాన్సర్ అవగాహన లేక మరణాలు సంభవిస్తున్నాయి అని సకాలంలో జాగ్రత్తలు పాటిస్తే క్యాన్సర్ నివారించవచ్చు అని తెలిపారు. మంచి ఆహారపు అలవాట్లు, పరిశుభ్రత పాటించాలని తెలిపారు. క్యాన్సర్ లక్షణాలు కనిపిస్తే డాక్టర్ ను సంప్రదించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ రామచంద్ర రావు, ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యులు




సంఘము వ్యవస్థాపక అధ్యక్షులు జంగం జోషి, కారుణ్య క్యాన్సర్ ఫౌండేషన్ సెక్రటరీ కోన ప్రకాశ్, లాజరస్,సత్య, పద్మ, వినీత సరస్వతి, రామలక్ష్మి, లలిత, శ్రీనివాస్, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు

# పర్యాటక మారేడుమిల్లిలో విషపు పొగల ముప్పు

## ఇళ్ల మధ్య డంపింగ్ యార్డ్ - ప్రజల ఆరోగ్యాలతో చెలగాటంలి

**మారేడుమిల్లి మనం న్యూస్ :** ప్రముఖ పర్యాటక కేంద్రంగా పేరుగాంచిన మారేడుమిల్లి మండలంలో ఇళ్ల మధ్యనే డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డంపింగ్ చేసిన చెత్తను తరచూ కాల్చడం వల్ల ఏర్పడుతున్న విషపూరిత పొగ చుట్టుపక్కల నివాస ప్రాంతాల్లోకి వ్యాపించి ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేస్తోంది.ప్రత్యేకించి ఈ పొగ కారణంగా చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాసకోస సంబంధిత వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. చెత్త కాల్చే సమయంలో వచ్చే దుర్వాసన, పొగ వల్ల ఇళ్లలో ఉన్నవారికి కళ్ల మంటలు, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పంచాయతీ కార్యదర్శి, సర్పంచులకు ఈ సమస్యపై పంచాయతీ కార్మికులు ఇప్పటికే తెలియజేసినా, అదే ప్రాంతంలో చెత్తకు మంట పెట్టడం కొనసాగుతుండటం విమర్శలకు దారితీస్తోంది. ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలు, దుకాణాల నుంచి వచ్చిన కాలం చెల్లిన కారం ప్యాకెట్లు, మసాలా ప్యాకెట్లు తదితరాలను అక్కడే పడవేయడంతో పరిస్థితి మరింత



దారుణంగా మారింది.పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందాల్సిన మారేడుమిల్లిలో ఈ తరహా నిర్లక్ష్యం ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని, వెంటనే డంపింగ్ యార్డును నివాస ప్రాంతాల నుంచి తరలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

## అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి

**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 4, మనం న్యూస్:** మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని మత్తు పదార్థాల జోలికి వెళ్లి మీ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి అన్నారు. మండల కేంద్రంలోని ఏకలవ్య కళాశాల, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు పరివర్తన కార్యక్రమంలో భాగంగా మహిళలపై జరిగే అత్యాచారాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత మత్తు పదార్థాలకు బానిసై వారి వారి ఆరోగ్యాన్ని చిత్తు చేసుకుంటున్నారని చెప్పారు. అనేక మంది యువత గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు బానిసై వారి బంగారు భవిష్యత్తుతో పాటు వారి వారి కుటుంబాన్ని కూడా దూరంగా ఉండి వారి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. గంజాయి పండించడంతో పాటు సేవించడం కూడా నేరమని, గంజాయి రవాణా చేయడం కూడా చట్టరీత్యా నేరమని అటువంటి వారిపై కఠినమైన చర్యలతో పాటు జైలు శిక్ష కూడా విధించడం జరుగుతుందని చెప్పారు.



ప్రతి ఒక్క యువత చెడు మార్గాలు వదిలేసి సన్మార్గంలో నడిచి వారు బంగారు భవిష్యత్తును వారి ఎంచుకోవాలని చెప్పారు. ప్రతి విద్యార్థి తల్లితండ్రుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు విద్యపై దృష్టి పెట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని చెప్పారు. నేటి సమాజంలో మహిళలపై జరిగే అత్యాచారాలు, సైబర్ నేరల గురించి పూర్తిగా వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ సురేష్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలి

**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 4, మనం న్యూస్:** పేద ప్రజలకు రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలని, ఎటువంటి అక్రమాలకు పాల్పడితే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఆర్డీఓ ఎంవిఎస్ లోకేశ్వరావు అన్నారు. మండలంలోని అరకు సంత బయలు రేషన్ డిపోలో బుధవారం నిత్యావసర సరుకుల పంపిణీ తీరును ఆర్డీఓ ఎంవిఎస్ లోకేశ్వరరావు, తహసీల్దార్ త్రివేణితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న నిత్యావసరాలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అందుతున్నాయా లేదా అనే అంశాన్ని వారు స్వయంగా పరిశీలించారు. తనిఖీలో భాగంగా డిపోలోని స్టాక్ రిజిస్టర్లను అధికారుల బృందం తనిఖీ చేసింది. నిల్వ ఉన్న బియ్యం నాణ్యతను పరిశీలించి, లబ్ధిదారులకు అందిస్తున్న తూకంపై ఆరా తీశారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ కార్డుదారులకు కేటాయించిన సరుకులను ఎటువంటి కోత విధించకుండా పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలని డీలర్లను ఆదేశించారు. సరుకుల కోసం వచ్చిన ప్రజలతో అధికారులు నేరుగా మాట్లాడారు. ఈ-కేవైసీ ప్రక్రియ, వేలిముద్రల సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి





తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో సరుకులు అందేలా చూడాలని తహసీల్దార్ త్రివేణికి సూచించారు.నిర్ణీత సమయం ప్రకారం డిపోలను తెరిచి ఉంచాలి, డిపోల వద్ద స్టాక్ వివరాలు, ధరల పట్టికను పర్యాటక బోర్డులపై స్పష్టంగా ప్రదర్శించాలన్నారు. పంపిణీలో అవకతవకలకు పాల్పడినా లేదా సరుకులను పక్కదారి పట్టించినా డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్‌ను ఢీకొట్టిన లారీ ముగ్గురికి గాయాలు




**ఆనందపురం. మనం న్యూస్ ఫిబ్రవరి 4:** పొగమంచు దట్టంగా ఉండడంతో తగరపు వలస ఆనందపురం జాతీయ రహదారిపై తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. ఉదయం ఐదు గంటల ప్రాంతంలో పెద్దిపాలెం వద్ద బ్రిడ్జి సమీపంలోని శ్రీ చైతన్య క్యాంపస్ దగ్గర గడ్డిలోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను కేరళ రిజిస్ట్రేషన్ లారీ వెనుక నుంచి ఢీకొట్టింది. గజపతినగరం నుంచి అన్లోడింగ్ పాయింట్‌కు గడ్డి తీసుకెళ్తున్న ట్రాక్టర్‌ను కేరళకు చెందిన లారీ (నంబర్: కెఏ 56 8386) వేగంగా వచ్చి వెనుక నుంచి ఢీకొట్టడంతో ట్రాక్టర్ అదుపు తప్పి రోడ్డుమధ్య డివైడర్ వైపు ఎక్కింది. ప్రమాద సమయంలో ట్రాక్టర్‌పై డ్రైవర్‌తో పాటు ముగ్గురు వ్యక్తులు ఉండగా, వారికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని వెంటనే విశాఖపట్నం కేజీహెచ్ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందిస్తున్నారు. వారిలో ఒకరికి నడుము భాగంలో తీవ్ర గాయాలు కావడంతో స్కానింగ్ తదితర వైద్య పరీక్షలు చేసున్నారు.ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ వాహనం వదిలి పరారైనట్లు సమాచారం. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేసి వాహనాల రాకపోకలు సజావుగా నిర్వహించారు. అనంతరం ఆనందపురం పోలీస్ స్టేషన్ లా అండ్ ఆర్డర్ విభాగానికి సమాచారం అందించారు.

# నరకంగా మారిన రాత్రి ప్రయాణం..!!



**ఆనందపురం. మనం న్యూస్. ఫిబ్రవరి 4 :** రాత్రి 7గంటల తరువాత వాహనాలు నడపాలంటే భయంవేస్తోంది.ఎదురొచ్చే వాహనాల ఎల్ ఈ డి లైట్స్ వల్ల కళ్లు కనిపించకుండ పోతున్నాయి .కొత్తగా వచ్చే వాహనాలు కొత్తగా ఎల్ఈడి లైట్స్‌తో వస్తున్నాయి. ఆర్టీవో అధికారుల పర్యవేక్షణ కరువు. నియంత్రణ జాడ ఎక్కడ లేదు. గతంలో వాహనాల హెడ్ లైట్ కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ ఉండాలి అన్న నిబంధన ఉండేది.. ఆ రూల్ తీసేసారో ఉందో తెలీదు. ఎల్ఇడి లైట్ ల వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక...కళ్ళు మసకబారి ఏమీ కన పడకుండా పోయి. ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి, కనుక సంబంధిత అధికారులు వాహనాల హెడ్ లైట్స్‌లకు వస్తున్న ఎల్ఈడి లైట్స్ గురించి చర్య తీసుకొని కనీసం హెడ్ లైట్ల కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ కానీ, బ్లాక్ పెయింట్ కానీ వేయాలనే రూల్‌ను పునరుద్ధరించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

# చెత్త కుప్పలో బాంబు అంటూ పరుగులు..



మనం న్యూస్ విశాఖ విశాఖలోని తాటిచెట్లపాలెంలో అర్ధరాత్రి బాంబు కలకలం రేపింది. చెత్తకుప్పలో ఉన్న స్కూల్ బ్యాగ్‌లో లైటింగ్ బ్లింక్ కావడంతో స్థానికులు భయంతో పరుగులు తీశారు. ఐఎఫ్ఆర్ నేపథ్యంలో అక్కడికి వెళ్లిన పోలీసులు వేంటనే 112కి కాల్ చేసి అప్రమత్తం చేశారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ అక్కడికి వెళ్లి పరిశీలించగా పిల్లలు ఆడుకునే బొమ్మ అని నిర్ధారణ అయింది. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## సత్యవతి మృతి పట్ల సిరి సహస్ర సంతాపం

### --కుటుంబ సభ్యులకు పరామర్శ



**ఆనందపురం. మనం న్యూస్. ఫిబ్రవరి 4 :** ఆనందపురం మండలం గొట్టిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బంటుపల్లి మణి శంకర్ నాయుడు మాతృమూర్తి బంటుపల్లి సత్యవతి అకాల మరణం చెందడం పట్ల ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైఎస్ఆర్ సీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె సిరి సహస్ర ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. సత్యవతి మరణవార్త తెలిసిన వెంటనే సిరి సహస్ర గొట్టుపల్లి లోని వారి స్వగ్రామానికి చేరు కున్నారు. మృతదేహానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మాతృ శోకంతో ఉన్న శంకర్ నాయుడును వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. ఈ క్లిష్ట సమయంలో ఆ కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాం క్షించారు. ఆమె వెంట మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు బంక సత్యనారాయణ, ఆనందపురం సర్పంచ్ చందక లక్ష్మి, సహకార సంఘం మాజీ అధ్యక్షుడు చందక సూరిబాబు స్థానిక వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.


# ఒకరి భూమి మరొకరు విక్రయం!

### లబోదిబోమంటున్నా రైతన్నలు!?
### మూడేళ్లుగా తిరుగుతున్న స్పందించని అధికారులు!??





అనకాపల్లి/ చీడికాడ మనం బ్యూరో ఫిబ్రవరి 4: వారసత్వంగా సంక్రమించిన భూమిని మరొకరు విక్రయించడంతో రైతన్నలు లబోదిబోమంటున్నారు. ఈ సమస్యపై మూడేళ్లుగా రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్న సమస్య పరిష్కరించలేదని బాధితులు బుధవారం చీడికాడ తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ కు మరోసారి వినతి పత్రాలు సమర్పించి, విలేఖర్లకు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని జి కొత్తపల్లి శివారు చిన్న గోగాడ గ్రామానికి చెందిన అద్దిపిల్లి సత్తిబాబు, అద్దిపల్లి రమణ, గొర్లి రాజబాబు ,గొర్లి రాము, జోగా చిన్నారావు, పంచదారల పెంటమ్మ, అద్దేపల్లి ఈశ్వరమ్మ, అద్దేపల్లి సంతోష్, అద్దేపల్లి శ్రీను, అద్దెపల్లి వెంకటరమణ, గూడెపు అర్జున, గూడెపు నూకాలు, లకు గల భూములు సుమారు 30 ఎకరాలు రీ సర్వేలో వివాదాస్పదంగా చూపించారని,



తమ వద్ద పూర్తి ఆధారాలతో అధికారులను పలుమార్లు కలిసినా స్పందించడం లేదని బాధితులు తెలిపారు. ఇదే కాకుండా తమకు వారసత్వంగా సంక్రమించిన భూమి సర్వే నెంబర్ 28, 29 సి, 29/1లలో 2. 03 ఎకరాలు, గుమ్మాల సూర్య ప్రకాష్, సర్వే నెంబర్ 17, 22 లలో 5.59 ఎకరాలను బండారు దేముడు నాయుడు లు వారి సరిహద్దులతో తమ భూమిని సిమ్స్ సంస్థకు విక్రయించారని. ఈ సమస్య పరిష్కరించమని మూడేళ్లుగా చీడికాడ తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాలు సమర్పించి తిరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. తమ గోడును ఎవరికి చెప్పుకోవాలో తెలియక అనేక ఇబ్బందులు పడుతున్నామని, అన్ని హక్కులతో అన్ని పత్రాలతో తమ సాగులో ఉన్న భూములను వివాదాస్పదంగా నమోదు చేసి తమకు ఇబ్బందులు పాలు చేస్తున్నారని. అధికారులకు పలుమార్లు తెలిపిన స్పందించడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని గ్రామానికి చెందిన రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## బత్తుల తాతయ్య బాబుకు అభినందనలు తెలిపిన దేవరాపల్లి మండల పార్టీ నాయకులు



**దేవరాపల్లి మనం ప్రతినిధి:** అనకాపల్లి జిల్లా పార్లమెంట్ అధ్యక్షులుగా నియమితులైన బత్తుల తాతయ్య బాబుకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రునాయుడు పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు బుధవారం అనకాపల్లి పెంటకోట కన్వెన్షన్ హాలు భవనంలో జరిగిన బత్తుల తాతయ్య బాబు ప్రమాణ స్వీకారానికి హాజరై నాయకులు శుభాకాంక్షలు తెలిపారు రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ గా ఇప్పటికే బాధ్యతలు నిర్వహిస్తున్న తాతయ్యకు జిల్లా పార్లమెంట్ అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందని పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు తాతయ్య బాబుకు జిల్లా పార్లమెంట్ అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు పార్టీ అధ్యక్షులుని వెంట కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు ప్రయాణిస్తూ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని మండల నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దోగ్గ దేముడు నాయుడు మాజీ సర్పంచ్ చల్లా తాతయ్యలు పార్టీ సీనియర్ నాయకులు సోమిరెడ్డి గోవింద ఆవు గడ్డ కోటిపల్లి నాయుడు సబ్బవరపు మాలి బాబు తదితరులు పాల్గొన్నారు.



## సి సి రోడ్ ప్రారంభోత్సవం కార్యక్రమం లో ప్రభుత్వవిప్ అశోక్

ఇచ్ఛాపురం మనం న్యూస్ : ఇచ్ఛాపురం మండలం కొలిగాం గ్రామంలో సిసి రోడ్ శంకుస్థాపన కార్యక్రమంలో ఇచ్ఛాపురం ఎమ్మెల్యేఅశోక్ పాల్గొన్నారు ఎమ్మెల్యేతో పాటు కూటం నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఈనెల 12 జరిగే సమ్మె జయ ప్రదం చేయండి!



**దేవరాపల్లి మనం ప్రతినిధి:** లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనాలు చెల్లించాలని, హెచ్ ఆర్ పాలసీ, స్త్రీ నిధి ఇన్సెంటీవ్స్ బకాయిల చెల్లింపు, సెల్ఫోన్స్, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈనెల 12 న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో పల్గోంటున్నట్లు వి ఒ ఎ లు దేవరాపల్లి ఎ పి ఎం కు బుధవారం సమ్మె నోటీసు ఇచ్చారు అనంతరం విఒఎలు సంఘం నాయకులు జి రాము కె సూరిబాబు కె స్రుజన తో పాటు వ్యవసాయకార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి వెంకన్న మట్లాడారు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనాలు చెల్లించాలని,పని భద్రత కల్పించాలని డిమాండ్ చేసారు రాష్ట్రంలో విఓఏలు పొదుపు సంఘాల మహిళలకు సేవలు అందిస్తున్నారని. కనీస వేతనం కోసం,ఉద్యోగ భద్రత కోసం, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం, స్త్రీనిధి ఇన్సెంటీవ్స్ బకాయిలు చెల్లింపు సెల్ఫోన్స్ ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధనకై కార్మిక హక్కులకు భంగం కలిగించే విధంగా ఉన్న లేబర్ కోడ్స్ రద్దు కోసం కేంద్ర కార్మిక సంఘాలు పిలుపు మేరకు 2026 ఫిబ్రవరి 12 న దేశ వ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో విఓఏలందరూ పాల్గొంటామని స్పష్టం చేశారు. డిమాండ్స్ 1) లేబర్కోడ్స్ రద్దు చెయ్యాలి. కార్మిక చట్టాలను పటిష్టపర్చి అమలుచేయాలి. 2) ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ, అమ్మకాలను ఆపాలి. ప్రజాసంపదను కాపాడాలి. 3) కనీసవేతనాలు చెల్లించాలి. 4) హెచ్ఆర్ పాలసీ అమలుచేయాలి. 5) 2 సంll ల స్త్రీనిధి ఇన్సెంటీవ్స్ బకాయిలు చెల్లించాలి. 6) అక్రమ తొలగింపులు, రాజకీయ వేదింపులు ఆపాలి. 7) మొబైల్స్, సిమ్కార్డ్స్ ఇవ్వాలి. రీచార్జ్ యించాలి. 8) మహిళా మార్టులలో పొదుపుమహిళలు పెట్టిన పెట్టుబడులు తిరిగి సభ్యులకు చెల్లించాలి. 9) స్వావలంబన అమౌంట్ను పొదుపు మహిళలకు తిరిగి చెల్లించాలి. 10) గ్రూప్ ఇన్సూరెన్స్ అమలు చెయ్యాలి.కోరారు ఈకార్యక్రమంలో లీలా కె అప్పారావు టి అప్పారావు జి వెంకటి తో పాటు అదికసంఖ్యలో విఓఎలు పల్గోన్నారు.

# డీఎస్పీ మల్టీ అసెట్ ఓమ్ని ఫండ్ ఆఫ్ ఫండ్స్ ప్రారంభం




విశాఖపట్నం మనం: మార్కెట్లను నిరంతరం గమనించడం, అసెట్ అలొకేషన్ నిర్ణయాలను సరైన సమయంలో తీసుకోవడం లేదా వివిధ మార్కెట్ చక్రాల్లో అనేక పెట్టుబడులను నిర్వహించడం కష్టంగా అనిపించే పెట్టుబడిదారుల కోసం పెట్టుబడులను సులభతరం చేయాలనే ఉద్దేశంతో, డీఎస్పీ మ్యూచువల్ ఫండ్ ఈ రోజు డీ ఎస్ పీ మల్టీ అసెట్ ఓమ్ని ఫండ్ ఆఫ్ ఫండ్స్ ప్రారంభాన్ని ప్రకటించింది. ఇది ఓపెన్ ఎండెడ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ పథకం. ఈ న్యూ ఫండ్ ఆఫర్ ఫిబ్రవరి 5, 2026న ప్రారంభమై ఫిబ్రవరి 19, 2026న ముగుస్తుంది. ఈ ఫండ్కు శక్తినివ్వేది డీ ఎస్ పీ నెట్రా ఇది డీఎస్పీ మ్యూచువల్ ఫండ్కు చెందిన అంతర్గత మార్కెట్ ఇంటెలిజెన్స్ ఫ్రేమ్వర్క్. మార్కెట్ డేటా, విలువలు మరియు దీర్ఘకాలిక చారిత్రక నమూనాలను ఉపయోగించి వివిధ అసెట్ తరగతుల్లోని రిస్క్ మరియు మార్జిన్ ఆఫ్ సేఫ్టీని అంచనా వేయడం ద్వారా, మార్కెట్ పరిస్థితులు మారుతున్నప్పుడు అసెట్ అలొకేషన్ నిర్ణయాలకు మార్గనిర్దేశం చేయడంలో డీఎస్పీ నెట్రా సహాయ పడుతుంది. మార్కెట్ లీడర్షిప్లో తరచూ మార్పులు, వడ్డీ రేటు చక్రాలు మరియు గ్లోబల్ అనిశ్చితితో నిండిన వాతావరణంలో, అంచనాలపై లేదా ప్రతిస్పందనాత్మక నిర్ణయాలపై ఆధారపడకుండా, విభిన్న పెట్టుబడులతో కొనసాగేందుకు పెట్టుబడిదారులకు ఈ ఫండ్ ఒక నిర్మితమైన మార్గాన్ని అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. డీఎస్పీ మల్టీ అసెట్ ఓమ్ని ఫండ్ ఆఫ్ ఫండ్స్ఈక్విటీ ఆధారిత పథకాలు, డెట్ ఆధారిత పథకాలు మరియు బంగారం, వెండి ఈటీఎఫ్ల వంటి కమోడిటీ ఆధారిత పథకాలలో పెట్టుబడులు పెడుతుంది. మార్కెట్ సంకేతాల ఆధారంగా అసెట్ అలొకేషన్లు డైనమిక్గా సర్దుబాటు చేయబడతాయి. వివిధ అసెట్ తరగతుల మధ్య పెట్టుబడులను విస్తరించడం ద్వారా, ఒకే రిటర్న్ మూలంపై ఆధారపడకుండా, వృద్ధి అవకాశాలు మరియు రిస్క్ నిర్వహణ మధ్య సమతుల్యతను సాధించడమే ఈ ఫండ్ లక్ష్యం. ఈ ఫండ్ యొక్క ముఖ్య లక్షణం అనేక ఏఎంసీలలోని ఫండ్స్ మరియు ఈటీఎఫ్లలో పెట్టుబడి పెట్టే సౌలభ్యం కలిగి ఉండడం. దీని ద్వారా మార్కెట్ లీడర్షిప్ మరియు సాపేక్ష అవకాశాలు కాలక్రమేణా మారినప్పుడు పోర్ట్ఫోలియో అనుగుణంగా మారగలుగుతుంది. ఇందుకోసం పరిశ్రమలోని ఉత్తమ ఈక్విటీ ఫండ్ మేనేజర్ల స్టాక్ ఎంపిక సామర్థ్యాన్ని, డీ ఎస్ పీ నెట్రా యొక్క అసెట్ అలొకేషన్ వ్యూహాలతో

# త్రినాథస్వామి లేని లోటు తీరనిది

## నివాళులర్పించిన ఎమ్మెల్యే, పప్పల చలపతిరావు





**అచ్యుతాపురం-మనం ప్రతినిధి ఫిబ్రవరి 4:** మడుతూరు గ్రామ మునసబు మోటూరు త్రినాథ స్వామి లేని లోటు తీరనిది అని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మరియు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు అన్నారు. బుధవారం త్రినాథ స్వామి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులుల ర్పించారు. త్రినాథ స్వామి మడుతూరు గ్రామ అభివృద్ధి కోసం నిత్య కష్ట పడేవారని గుర్తు చేసు కున్నారు. తెలుగుదేశం పార్టీలో నాతో పాటు సుధీర్ఘ కాలం పని చేశాడు అని మాజీ ఎంపీ పప్పల చలపతిరావు అన్నారు. ఆయన ఆత్మ శాంతించాలని కోరుతూ నివాళులు అర్పించారు. వీరితో పాటుగా మండల నాయకులు గ్రామస్థులు ఘన నివాళులు అర్పించారు.

# ఆముదాలవలస నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణంలో నూతన అధ్యాయం

## తాడివలస పంచాయతీలో 2 కోట్ల 85 లక్షలు రూపాయలు తో నిర్మించిన పలు బీటీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కూన రవికుమార్



**మనం న్యూస్ ఆముదల వలస :** ఆముదాలవలస నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు శర వేగంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఆముదాలవలస నియోజకవర్గ శాసనసభ్యులు మరియు రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ పొందూరు మండలం తాడివలస పంచా యతీ పరిధిలో నిర్మించిన తాడి వలస ర్డబి రోడ్డు నుండి పీహెచ్ వరకు మరియు లచ్చయ్య పేట నుండి కావలి గ్రామం వరకు పలు బీటీ రోడ్లను మరియు తాడి వలస గ్రామంలో నిర్మించిన పలు సిసి రోడ్లు ఈ రోజు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా రహదారులు గ్రామాల ప్రగతికి ప్రాణా ధారమని, నాణ్యమైన రోడ్ల నిర్మాణం వల్ల ప్రజల జీవన విధానం మెరుగుపడటంతో పాటు వ్యవసాయ, వాణిజ్య కార్య కలాపాలకు కూడా ఊతం లభిస్తుందని అన్నారు. తాడివలస పంచాయతీ పరిధిలో ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న రోడ్ల సమస్యను పరిష్కరించ గలిగినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఈ బీటీ రోడ్ల ప్రారంభంతో గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం అవు తాయని, విద్యార్థులు, రైతులు, కార్మికులు, వృద్ధులు అందరికీ ఎంతో ప్రయోజనం చేకూరు తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అక్షరాలా అమలు చేస్తూ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని

6లో

# రెవిన్యూ పిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి

- రీ సర్వే తప్పులను సరిదిద్దాలి
- రీ వెరిఫికేషను తరువాత పిర్యాదులు వస్తే కఠిన చర్యలు
- తప్పులు లేని పట్టాదారు పాసుపుస్తకాలు అందించాలి
- నూరుశాతం నీటి తీరువా వసూలు చేయాలి
- జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్





**అనకాపల్లి/చీడికాడ మనం బ్యూరో ఫిబ్రవరి 4:** రీ సర్వేలో వచ్చిన పిర్యాదు లపై రీ వెరిఫికేషను చేసి సరిచేసి తప్పులు లేని పట్టాదారు పాసుపుస్తకాలను ప్రజలకు అందించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తహశీల్దార్లను ఆదేశించారు. రీసర్వే, రీ వెరిఫికేషను, పి.జి.ఆర్.ఎస్., రెవిన్యూ క్లినిక్, పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ, నీటితీరువా, సివిల్ సప్లయి తదితర అంశాలపై కలెక్టరు కార్యాలయం నుండి తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్లరు సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశంలో రెవిన్యూ సంబంధిత అంశాలపై మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రీసర్వే లో వచ్చిన పిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, రీ వెరిఫికేషను తరువాత పేరు, సర్వేనెంబరు, విస్తీర్ణం వివరాలలో తప్పులు లేని పాసుపుస్తకాలను భూయజమానులకు అందించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. రీ-వెరిఫికేషనులో క్షేత్ర స్థాయి అందికారులు పంపిన నివేదికలోని వివరాలను సరిచూసుకొని సంతృప్తి పొందిన తరువాత మాత్రమే తహశీల్దార్లు రిపోర్టు పంపించాలని, రీ-వెరిఫికేషను తరువాత భూసంబంధిత వివరాలు, పాసుపుస్తకాలలో తప్పులు వస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పి.జి.ఆర్.ఎస్. మరియు రెవిన్యూ క్లినిక్ ద్వారా వచ్చే పిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించి, వివరాలను పిర్యాదుదారునికి తెలియజేయాలని, ఎండార్సుమెంటు కాపీ అందజేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. జిల్లాలో వివిధ విడతలలో చేపట్టిన రేసర్వే పనులు షెడ్యూలు ప్రకారం పూర్తిచేయాలన్నారు. రీ సర్వే సమయంలో రీ సర్వే, భూవ్నీ వివరాలను భూయజమానులకు తప్పని సరిగా తెలియజేయాలని, అందుకు అన్ని రకాల మార్గాలను వినియోగించుకోవాలన్నారు. రీ సర్వేలో ప్రభుత్వ భూముల వివరాలను తప్పని సరిగా రికార్డులలో నమోదుచేయాలని తెలిపారు. రీ సర్వే పూర్తయిన గ్రామాలలో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ పూర్తిచేయాలన్నారు. నీటి తీరువా వసూలు పూర్తిచేయాలని, గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించి శతశాతం చెల్లింపులు జరిగేలా వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. సివిల్ సప్లయికి సంబంధించి డిజిటల్ కార్డులన్నింటిని పంపిణీ పూర్తిచేయాలని, లక్ష్యం మేరకు రేషను షాపులు నెలవారీ తనిఖీలు చేయాలని, దీపం పథకానికి సంబంధించిన డబ్బులు పడని ఖాతాలకు డబ్బులు జమఅయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

# ఎవరూ మార్పులు చేయడానికి వీలు లేకుండా

## -జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



**అల్లూరి జిల్లా పాడేరు మనం ప్రతినిధి :** రైతులకు రీసర్వే ఆధారంగా ప్రభుత్వం రాజముద్రలతో పట్టాదారు పాసుపుస్తకాలు ఎవరూ మార్పు చేయడానికి వీలు లేకుండా అత్యధిక సాంకేతికతను జోడించి ఇవ్వడం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. పాడేరు మండలం బొక్కెల గ్రామంలో మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రెవెన్యూ అంశాలపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. రెవెన్యూ అంశాలతో మన జీవితాలు చాలా ముడిపడి ఉంటాయని వాటిపై అవగాహన పెంచుకోవడం వలన సమస్యలను త్వరగా పరిష్కరించుకోడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రతి రైతుకు తనకు ఉన్నటువంటి భూమికి సంబంధించి యూనిక్ నెంబర్ క్యూఆర్ కోడ్ తో ఈ పాస్ పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరికి మీ పాసుపుస్తకం పై ఉన్న క్యూఆర్ కోడ్ గానీ యూనిట్ నెంబర్లు గాని ఉండవని అది మీ ఒక్కరికే ఉంటుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఎక్కడైనా పొరపాట్లు జరిగితే వెంటనే రెవెన్యూ సిబ్బందిని సంప్రదించి అవి సరి చేసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రీ సర్వే చేసి ప్రభుత్వమే నేరుగా మీ ఇంటి వద్దకు వచ్చి పాస్ పుస్తకాలు అందించడం శుభ పరిణామం అన్నారు. పట్టాదారు పాసు పుస్తకాల్లో ఎటువంటి తప్పిదాలు జరగకూడదని రైతుల పేర్లు దోషాలు ఉండడానికి వీలులేదని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని దీనివలన మరింత నిర్దిష్టంగా రి సర్వే చేయడం పాస్ పుస్తకాలు అందించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, పిఎసిఎస్ చైర్మన్ డప్పోడి వెంకటరమణ, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు రేగం కొండబాబు, మాజీ ఎంపీటీసీ బద్నైని రాంబాబు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కించ వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ,రైతులు మండల తహసీల్దార్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెదకాపు సూర్యనారాయణను ఘనంగా సత్కరించిన గురు స్వాములు





**పాయకరావుపేట,ఫిబ్రవరి 4 మనం :** లక్కీ డ్రాలో అయ్యప్ప స్వామి విగ్రహాలను గెలుచుకున్న పెదకాపు సూర్యనారాయణను బుధవారం చంటి గురు స్వామి, సూరిశెట్టి కన్నా ప్రకాష్ స్వామి, దేవవరపు శ్రీనివాసరావు, కొంకిపూడి మూలయ్య, దేవవరపు బుల్లిబాబు, కోన నగేష్ తదితర గురుస్వాములు ఘనంగా సత్కరించారు. "అఖిల భారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్" నిర్వహించిన డ్రాలో పాత్తేరు గ్రామానికి విగ్రహాలు రావడం అదృష్టంగా భావిస్తున్నామని గురుస్వాములు తెలిపారు. ఈ సంధర్భంగా పాత్తేరు గ్రామంలో అయ్యప్ప సేవా తత్పరులైన గురు స్వాములు ప్రత్యేక అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. అఖిల భారత అయ్యప్ప చిమ్ముద్ర సేవా ట్రస్ట్ అధ్యక్షుడు చంటి గురుస్వామి పాత్తేరు గ్రామానికి చెందిన దేవరపు శ్రీనివాసరావు గురుస్వాములు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్ముద్ర సేవా ట్రస్ట్ సభ్యులు అన్నదానానికి విరాళాలు అందించిన దాతలకు లక్కీ డీప్ నిర్వహించారు. ఈ డ్రాలో గ్రామానికి చెందిన పెదకాపు సూర్య నారాయణ వినాయకుడు, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్ప స్వాముల విగ్రహాలను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సూర్యనారాయణను సత్కరిస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి అయ్యప్ప పరివారదేవతలతో సహా వేంచేయడం అదృష్టంగా భావిస్తున్నామని శ్రీను గురు స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల రవి, కొంకిపూడి రమేష్, పారేపల్లి శ్రీను, పారేపల్లి అప్పారావు, దేవవరపు వెంకటరావు, మాకినీడి చిట్టిబాబు, దేవవరపు రఘు, విశ్వనాథుని బాబ్జి, గానాల మహేశ్వరరావు, గానాల మణికంత, గోనెల దివాణం, కొంకిపూడి రమేష్, జీను నాగేష్, దేవవరపు వెంకటేష్ పాల్గొన్నారు.

# ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌తో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు భేటీ



**టెక్కలి , ఫిబ్రవరి 04: మనం న్యూస్ :** 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో, ముందస్తుగా బడ్జెట్ కూర్పుపై రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్థక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు , ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రైతన్నలకు బలమైన అండగా నిలిచేలా వ్యవసాయ, అనుబంధ శాఖల అభివృద్ధికి, అలాగే రాష్ట్రంలో పాడి పరిశ్రమను మరింత ప్రోత్సహించే దిశగా వ్యవసాయ మరియు పశుసంవర్థక శాఖలకు అవసరమైన నిధుల కేటాయింపులపై సుదీర్ఘంగా చర్చించారు. రైతుల ఆదాయం పెంపు, వ్యవసాయ ఉత్పాదకత వృద్ధి, ఆధునిక సాంకేతికత అమలు, పశుసంవర్థక రంగ విస్తరణ వంటి అంశాలకు బడ్జెట్‌లో ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆర్థిక మంత్రికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వ్యవసాయ, అనుబంధ శాఖల పరిధిలో ముఖ్యమైన కార్యాలయ భవనాలు, మౌలిక వసతుల నిర్మాణం, కొనసాగుతున్న మరియు ప్రతిపాదిత ప్రాజెక్టుల అమలుకు అదనపు నిధులు అవసరమని వివరించారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల కోసం అదనపు బడ్జెట్ కేటాయింపులు చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు కోరారు. ఈ విజ్ఞప్తిపై ఆర్థిక మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ సానుకూలంగా స్పందిస్తూ, రైతు సంక్షేమం, వ్యవసాయ, పశు సంవర్థక రంగాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తుందని భరోసా ఇచ్చారు. రాబోయే బడ్జెట్‌లో ఈ రంగాలకు తగిన నిధులు కేటాయించే దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# అంబటి రాంబాబు వ్యాఖ్యలపై తారువ గ్రామంలో లక్ష సంతకాల సేకరణ ప్రారంభం...

## అంబటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్



**దేవరాపల్లి మనం ప్రతినిధి:** మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలు మండలంలో తీవ్ర దుమారం రేపుతున్నాయి. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, కూటమి నేత కిలపర్తి భాస్కర రావుల మార్గదర్శకత్వంలో దేవరాపల్లి మండలం తారువ గ్రామంలో నిరసన జ్వాలలు మిన్నంటాయి. రాంబాబు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ఆయనపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ "లక్ష సంతకాల సేకరణ" కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.**ప్రజాక్షేత్రంలోనే బుద్ధి చెబుతాం:**తారువ టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు అల్లు సరోజ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. అంబటి రాంబాబు నోరు అదుపులో పెట్టుకోకపోతే ప్రజాక్షేత్రంలోనే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ సంతకాల సేకరణ ఉద్యమం నేటి నుంచి మండలంలోని ప్రతిగ్రామానికి చేరుకుంటుందని, అంబటి అహం కారానికి వ్యతిరేకంగా ప్రజలందరూ ఏకం కావాలని పిలుపు నిచ్చారు.**కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:**ఈ కార్యక్రమంలో ఉయ్యాల చింతగంట డైరెక్టర్ ఆర్. అశోక్ కుమార్, సిహెచ్. రాము, ఆర్. సత్యనారాయణ, కోఆపరేటివ్ డైరెక్టర్ యాల అప్పలనాయుడు, గ్రామ కార్యదర్శి కైచెర్ల సూర్యనారాయణ, మామిడిపల్లి టీడీపీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, కార్యదర్శి నక్కేల వెంకట్రావు, మాజీ సర్పంచ్ పోతల రాజు నాయుడు, బిజెపి సీనియర్ నాయకులు కె. శ్రీను, అడ్వకేట్ భత్తి గోవింద తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.విజ్ఞప్తి: టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో ప్రతి ఇంటికి వెళ్లి ఈ సంతకాల సేకరణలో పాల్గొని విజయవంతం చేయాలని అల్లు సరోజ శ్రీనివాసరావు కోరారు.

# చంద్రబాబు 'రెడ్ బుక్' రాజ్యాంగం నడుస్తోంది

## మాజీ డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు ధ్వజం



మాడుగుల మనం ప్రతినిధి, ఫిబ్రవరి 4:రాజకీయ ప్రయోజనాల కోసం కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని వివాదాల్లోకి లాగడం అత్యంత దురదృష్టకరమని మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మండిపడ్డారు. బుధవారం మాడుగులలో వైసీపీ శ్రేణులతో కలిసి ఆయన భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కూటమి ప్రభుత్వ తప్పుడు ప్రచారాలపై స్థానిక ఎస్సై నారాయణరావుకు ఫిర్యాదు అందజేశారు.

**ప్రధాన విమర్శలు:**రాజకీయ లబ్ధి కోసమే ఆరోపణలు: తిరుమల లడ్డూలో జంతు కొవ్వు కలిపారన్న ఆరోపణలు కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని, విచారణలో వైసీపీ నేతల ప్రమేయం లేదని తేలినా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఫోటోలతో దుష్ప్రచారం: జగన్ మోహన్ రెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, వైవి సుబ్బారెడ్డిల ఫోటోలతో తప్పుడు ఫ్లెక్సీలు వేయడం చంద్రబాబు దురుద్దేశానికి నిదర్శనమన్నారు.శాంతి భద్రతల క్షీణత: మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ ఇళ్లపై దాడులు చేస్తుంటే పోలీసులు మౌనంగా ఉండటం దారుణమని, రాష్ట్రంలో రాజ్యాంగ పాలన కనుమరుగైందని విమర్శించారు.రాష్ట్రపతి పాలన అవసరం: రాష్ట్రంలో దౌర్జన్య పాలన సాగుతోందని, ఏపీలో రాష్ట్రపతి పాలన విధించడానికి ఇంతకన్నా కారణాలు అవసరం లేదని ధ్వజమెత్తారు.

**పాల్గొన్న ముఖ్య నాయకులు:**ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేమవరపు రామధర్మజ (పెదబాబు), ఎంపీపీ తాళపురెడ్డి వెంకటరాజారాం, గొల్లవెల్లి సంజీవరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శానాపతి కొండలరావు, సిడిసి చైర్మన్ సుంకరి శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే సర్పంచ్ యడ్ల కళావతి, ఉపసర్పంచ్ జవ్వాది వరహాలు, వైసీపీ పట్టణ అధ్యక్షులు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, బీసీ సెల్ అధ్యక్షులు యడ్ల హేమంత్ కుమార్ మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆముదాలవలస నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణంలో నూతన అధ్యాయం

5వ పేజితరువాయి

స్పష్టం చేశారు.అలాగే రానున్న రోజుల్లో కూడా ఆముదాలవలస నియోజకవర్గంలోని ప్రతి మండలం, ప్రతి పంచాయతీలో అవసరమైన ప్రతీ రోడ్డు వేస్తామని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని, ముఖ్యంగా రోడ్లు, త్రాగునీరు, విద్యుత్, విద్యా మరియు వైద్య రంగాల్లో సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కావాలి గ్రీష్మ , ప్రజాప్రతి నిధులు, కూటమి ముఖ్య నాయకులు, అధికారులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు.

# వైఎస్సార్సీపీ జెండా ఆవిష్కరించిన తిలక్



**సంతబొమ్మాళి మనం న్యూస్ :** మండలం బావనపాడు గ్రామంలో మండల వైస్సార్సీపీ అధ్యక్షులు బుడ్డా మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైస్సార్సీపీ జండా ఆవిష్కరించిన టెక్కలి నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ పేరాడ తిలక్ అనంతరం బావనపాడు పేద మహిళలకు రగ్గులు పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పాల వసంత రెడ్డి,సర్పంచులు మార్పు నాగభూషణం, జీరు బాబూరావు,ఎంపీటీసీ బచ్చల సుధాకర్, మండల పరిశీలకులు చిన్ని జోగారావు యాదవ్,లోకేష్ ,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాడుగుల గడ్డ - టీడీపీ అడ్డా



జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేసిన ఉండూరు దేముడు మాడుగుల ముద్దుబిడ్డకు కీలక బాధ్యతలు: జిల్లా టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఉండూరు దేముడు ప్రమాణ స్వీకారం!

**మాడుగుల మనం ప్రతినిధి , ఫిబ్రవరి 4:**అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీలో మాడు గుల నియోజకవర్గ ప్రాబల్యం మరోసారి చాటిచెప్పబడింది. జిల్లా కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, ప్రధాన కార్య దర్శిగా బాధ్యతలు చేపట్టిన ఉండూరు దేముడు గారు బుధవారం అనకాపల్లిలో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్య అతిథిగా విచ్చేసి, సామాజిక న్యాయం కేవలం టీడీపీతోనే సాధ్యమని కొనియాడారు. జిల్లా అధ్య క్షుడిగా వరుసగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన బత్తుల తాతయ్య బాబు గారితో కలిసి ఉండూరు దేముడు మరియు 40 మంది కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. మాడుగుల నాయకుల ఘన సన్మానం:తమ నియోజకవర్గ నాయకుడు ఉండూరు దేముడు జిల్లా స్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టడంతో మాడుగుల మండల కూటమి నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చి అభినందనలు తెలిపారు.

పాల్గొన్న ముఖ్య నాయకులు: పుప్పాల అప్పలరాజు (మార్కెట్ కమిటీ చైర్మన్) అద్దేపల్లి జగ్గారావు (పెద్దేరు రిజర్వాయర్ చైర్మన్) నందారపు సన్యాసిరావు (టీడీపీ మండల అధ్యక్షులు) పుప్పాల రమేష్ (మండల కార్యదర్శి) మైచెర్ల సన్యాసి నాయుడు, వడ్డీ రాజుకుమార్, సుంకర సింహా చలం నాయుడు, శ్రీనాథు చినబాబు తదితరులు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, యు వత మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొని ఉండూరు దేముడుకి పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. మాడుగుల అభి వృద్ధికి, పార్టీ బలోపేతానికి ఉండూరు దేముడు నియా మకం ఒక గొప్ప మైలురాయి అని నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# వార్షిక జిల్లా పోలీసు స్పోర్ట్స్ & గేమ్స్ మీట్-2025ను లాంఛనంగా ప్రారంభించిన జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర్ రెడ్డి

## పోలీసు ఉద్యోగులలో ఐక్యత, సమన్వయానికి క్రీడలే ప్రతీక జిల్లా ఎస్పీ
## ఉత్సాహంగా పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బంది






**శ్రీకాకుళం,ఫిబ్రవరి 4 :మనం న్యూస్ :** పోలీసు ఉద్యోగులలో ఐకమత్యం,జట్టు సమన్వయం, శారీరక-మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర్ రెడ్డి ఐపీఎస్ పేర్కొన్నారు. తండేవలసలో గల పోలీస్ శిక్షణ కేంద్రం పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వార్షిక జిల్లా పోలీసు స్పోర్ట్స్ & గేమ్స్ మీట్--2025 ప్రారంభ వేడుకలకు జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై, క్రీడా పోటీలను అధికారికంగా ప్రారంభించారు.ముందుగా జిల్లా ఎస్పీ పోలీసు క్రీడాజ్యోతిని వెలిగించి,గాలిలోకి శాంతికి చిహ్నంగా పావురాలు, బెలూన్లు ఎగురవేసి క్రీడాకారులలో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం వివిధ క్రీడా పోటీలకు ప్రారంభ సంకేతం ఇచ్చారు.ఈ వార్షిక క్రీడా పోటీలు మూడు రోజుల పాటు నిర్వహించనుండగా, శ్రీకాకుళం జిల్లా పోలీసు శాఖకు చెందిన శ్రీకాకుళం, టెక్కలి, కాశీబుగ్గ సబ్ డివిజన్లు, పోలీసు కార్యాలయం, ఆర్మ్డ్ రిజర్వ్, ఎస్‌టిఎఫ్, హోంగార్డ్స్ విభాగాలకు చెందిన మొత్తం ఏడు జట్లు వివిధ క్రీడాంశాల్లో పోటీపడి తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించనున్నాయి.ఈ వార్షిక క్రీడా పోటీల ప్రారంభ వేడుకల్లో పురుషుల 400 మీటర్ల పరుగు, పురుషులు మహిళల 100 మీటర్ల పరుగు,వంటి పోటీలను జిల్లా ఎస్పీ ప్రారంభించి, విజేతలుగా నిలిచిన పోలీసు అధికారులు, సిబ్బంది క్రీడాకారులకు అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు విధులు సాధారణంగా ఒత్తిడితో కూడుకున్నవి. అలాంటి పరిస్థితుల్లో క్రీడలు మనకు శారీరక ఉత్సాహంతో పాటు మానసిక ప్రశాంతతను అందిస్తాయని ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.క్రీడా మైదానంలో ఉన్నప్పుడు విధులు,ఒత్తిడి పూర్తిగా మర్చిపోయి, జట్టు స్ఫూర్తితో విజయం వైపు ముందుకు సాగుతామని తెలిపారు.స్పోర్ట్స్ ద్వారా జట్టు సమన్వయం, పరస్పర అవగాహన, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. ఇవే లక్షణాలు పోలీసు విధుల్లో కూడా అత్యంత అవసరం అని అన్నారు. ప్రతి సబ్ డివిజన్,పోలీసు కార్యాలయంకు చెందిన అధికారులు, సిబ్బంది, ఎస్‌టిఎఫ్, హోంగార్డులు అందరూ ఆసక్తితో పాల్గొని, ఈ క్రీడా పోటీలను స్ఫూర్తిదాయకంగా, విజయవంతంగా నిర్వహించాలి.అలాగే క్రీడాకారులు అందరూ ఆరోగ్యంగా, క్రమశిక్షణతో, స్నేహపూర్వక వాతావరణంలో పోటీల్లో పాల్గొని ఈ మూడు రోజుల క్రీడా సంబరాలను విజయవంతం చేయాలని కోరారు.వార్షిక స్పోర్ట్స్ & గేమ్స్ మీట్‌లో భాగంగా అథ్లెటిక్స్,వాలీబాల్, బ్యాడ్మింటన్ ,కబడ్డీ,క్రికెట్, బాస్కెట్ బాల్,షాట్ పుట్, టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ చైర్,వంటి వివిధ క్రీడా పోటీలు మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు.చివరగా జిల్లా ఎస్పీ క్రీడల్లో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియజేసి, క్రీడా స్ఫూర్తిని నింపారు.ఈ వార్షిక క్రీడా పోటీల ప్రారంభ వేడుకల్లో అదనపు ఎస్పీలు కె.వి. రమణ,పి.శ్రీనివాసరావు,డీఎస్పీలు సీహెచ్. వివేకానంద్, లక్ష్మణరావు, షేక్ సహబజ్ అహ్మద్,శేషాద్రి గోవిందరావు,పలువురు సీఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు,ఇతర పోలీసు అధికారులు,పోలీసు సిబ్బంది మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# కొండవాలు ప్రాంత సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ కు వినతి

## గంకల కవిత అప్పారావు యాదవ్
## గంకల కవిత అప్పారావు యాదవ్ వినతిపై స్పందించిన జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి :** జీవీఎంసీ కౌన్సిల్ హాల్ లో బుధవారం బడ్జెట్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జీవీఎంసీ 48వ వార్డు కార్పొరేటర్,జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్,జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు యాదవ్ పాల్గొన్నారు.బడ్జెట్ సమావేశం అనంతరం సమస్యల వలయంలో ఉన్న 48వ వార్డు సమస్యలపై ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజుతో కలిసి జీవీఎంసీ కమిషనర్ ను పర్యటన చేయాలని కోరారు.వార్డులో మహాత్మా గాంధీ నగర్, జవహర్ లాల్ నెహ్రూ నగర్, బాపూజీ నగర్ లో సీసీ రోడ్లు,డ్రైనేజీ లు మరమ్మత్తులకు గురి అయ్యాయని సీసీ రోడ్లు,డ్రైనేజీ లు సమస్యలు పరిష్కారం చూపాలని, ఇందిరా నగర్ -5లో సామాజిక భవనం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఇందిరా నగర్ -5లో గల వరుణ్ బజాజ్ షో రూమ్ వెనకాల సామాజిక భవనం నిర్మాణం చేపట్టాలని,వార్డులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,స్మశాన వాటికను కోట్ల రూపాయల జీవీఎంసీ నిధులతో



అభివృద్ధి చేయడం జరిగిందని సెక్యూరిటీ లేకఆకతాయిలు, మందుబాబులు ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసి అక్కడికి వచ్చే ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోగ్య కేంద్రం,స్మశాన వాటిక వద్ద సెక్యూరిటీ గార్డును,సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,ప్రధాన జంక్షన్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయాలని,వార్డులో చాలా చోట్ల రోడ్లు, ప్రధాన డ్రైనేజీలు మరమ్మత్తులకు గురి అయ్యాయని దీంతో వాహనదారులు ,ప్రజలు ఈ రోడ్డులో వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని, దెబ్బ తిన్న డ్రైనేజీలతో వర్షా కాలం తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని వార్డులో పలు చోట్ల నూతన డ్రైనేజీ నిర్మాణం చేపట్టి ప్రజల సమస్యలు పరిష్కారం చేయాలనీ, వార్డులో ఇప్పటివరకు నూతనంగా టెండర్లు దక్కించుకున్న కొన్ని పనులు మొదలు అవ్వలేదని టెండర్లు దక్కించుకున్న గుత్తేదారులు తక్షణమే పనులు ప్రారంభించేలా ఆదేశాలు జారీ చేయాలని, వార్డు అభివృద్ధిలో భాగంగా ఉన్న సమస్యలపై నూతనంగా టెండర్లను పిలవాలని,వార్డులో పర్యటించి క్షేత్ర స్థాయి నుంచి నెలకొన్న సమస్యలు నేరుగా చూసి,వార్డు పరిధిలో అవసరమగు మౌలిక వసతులు పర్యవేక్షణ చేసి ప్రజల ఇబ్బందులను నేరుగా గమనించి పరిష్కరించాలని మేయర్ ను జీవీఎంసీ కమిషనర్ ను కోరినట్టు గంకల కవిత అప్పారావు యాదవ్ తెలిపారు.

# చేపల్లి పాఠశాల హెడ్ మాస్టర్ దేశీది నరసింగరావుకు ఘన సన్మానం..

## పదవీ విరమణ అభినందన సభ




**జి.మాడుగుల,మనం ప్రతినిధి :** మండలం సింగర్భ పంచాయతీ పరిధిలోని చేపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేశీది నరసింగరావు ఉద్యోగ పదవీ విరమణ సందర్భంగా బుధవారం అభినందన సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు సంయుక్తంగా ఏర్పాటు చేసి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) బాబురావు మాట్లాడుతూ, ప్రధానోపాధ్యాయుడిగా నరసింగరావు విద్యారంగానికి చేసిన సేవలను కొనియాడారు. గిరిజన ప్రాంతంలో విద్యాభివృద్ధికి ఆయన చేసిన కృషి ప్రశంసనీయం అని, విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం అంకితభావంతో పనిచేశారని తెలిపారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించడంలో ఆయన పాత్ర ఎంతో కీలకమని, పాఠశాల అభివృద్ధికి అనేక కార్యక్రమాలను చేపట్టారని వక్తలు పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన నరసింగరావును పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సేవాకాలంలో సహకరించిన ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సంఘం నాయకులు సూర్యనారాయణ, రామారావు, చిట్టిబాబు, గంగన్నపడాల్, రాజు, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మాజీ సర్పంచ్ వెంకటరమణ, ఎంపిటిసి సభ్యురాలు లక్ష్మి, పెద్దబ్బాయి, రాజేశ్వరి, శ్రీహరి, చంద్రమోహన్, మహేష్, రామానందం, సత్యనారాయణ, రాజుపడాల్ విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల పాకలో నిద్రపోయి అనంతలోకాలకు..





**మాడుగుల మనం ప్రతినిధి, ఫిబ్రవరి 4:** మాడుగుల మండలం జంపెన గ్రామంలో సంభవించిన అగ్నిప్రమాదం ఒక నిరుపేద రైతు ప్రాణాన్ని బలితీసుకుంది. పశువుల పాకలో చెలరేగిన మంటల్లో చిక్కుకొని ధర్మిశెట్టి అచ్యుతారావు (45) అనే రైతు చికిత్స పొందుతూ మరణించారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.

ఘటన వివరాలు:పోలీసుల కథనం ప్రకారం.. అచ్యుతారావు మంగళవారం రాత్రి పశువులకు దానా వండారు. అయితే, వంట పూర్తయిన తర్వాత మంటను పూర్తిగా ఆర్పకుండానే ఆయన అదే పాకలో నిద్రపోయారు. అర్ధరాత్రి సమయంలో నిప్పుకణికలు పాకకు అంటుకోవడంతో మంటలు వేగంగా వ్యాపించాయి. ఈ ప్రమాదంలో పాకలో ఉన్న పశువులతో పాటు, గాఢ నిద్రలో ఉన్న అచ్యుతారావుకు కూడా తీవ్ర గాయాలయ్యాయి.

**చికిత్స పొందుతూ మృతి:**

ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే ఆయనను విశాఖపట్నం కేజీహెచ్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో బుధవారం చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. మృతుడికి భార్య దుర్గ ఉన్నారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాడుగుల ఎస్ఐ నారాయణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పర్సు దొంగ కు 14 నెలల జైలు శిక్ష




**చోడవరం : మనం. ప్రతినిధి : ఫిబ్రవరి 04,** చోడవరం పోలీస్ స్టేషన్లో నమోదైన క్రైమ్ నెం. 371/2024 యు/ఎస్ 303(2) బి.ఎన్.ఎస్. యాక్టు, చోడవరం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్ట్(జె.ఎఫ్.సి.ఎం) సి.సి నెం. 1/2025 ప్రకారం నిందితుడు గొన్నిపాటి సువార్త రాజు కు 14 నెలల సాధారణ జై శిక్ష విధిస్తూ న్యాయమూర్తి బుధవారం తీర్పు ఇచ్చారు దీనిపై చోడవరం పోలీసులు అందజేసిన వివరాలు ఇలా వున్నాయి.

ఫిర్యాదుదారు కంబిడి రవణ కుమారి, భర్త పేరు పంతులు, 24.12.2024 తేదీన గాజువాక నుండి పాడేరు వెళ్లేందుకు గాజువాక నుంచి చోడవరం వరకు బస్సులో ప్రయాణించి, చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద మధ్యాహ్నం సుమారు 1:00 గంటలకు బస్సు దిగి, పాడేరు వెళ్లే మరో బస్సు ఎక్కుతున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తి ఆమె బ్యాగ్‌లోని పర్సును దొంగిలించినాడు. ఆ పర్సులో రూ.1,000/- నగదు ఉన్నది. వెంటనే ఆమె బస్సు నుండి దిగివచ్చి దొంగతనం చేసిన వ్యక్తిని పట్టుకోవడానికి ప్రయత్నించినప్పటికీ, అతడు సంఘటన స్థలం నుండి పారిపోయినాడు. అట్టి వ్యక్తిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవలసిందిగా ఫిర్యాదు అందజేసారని తెలిపారు. ఈ కేసులో దర్యాప్తు సందర్భంగా స్టేషన్ సీ.ఐ. పి. అప్పలరాజు సూచనల మేరకు, దర్యాప్తు అధికారి బి. నాగ కార్తిక్, ఎస్.ఐ. ఆఫ్ పోలీస్, నిందితుడిని అరెస్ట్ చేసి, గౌరవనీయ న్యాయస్థానం ముందు హాజరు పరచగా, నిందితుడిని రిమాండ్‌కు పంపించినారు. ఏపీపీ హరిప్రియ వాదనలు విన్న అనంతరం గౌరవ న్యాయస్థానం, నిందితుడికి 14 నెలల సాధారణ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించినట్లు తెలియజేశారు.

# వారాడ -వేచలం తారు రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం



**దేవరాపల్లి మనం ప్రతినిధి:** మండలంలో వేచలం -వారాడ తారు రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దశబ్ద కాలంగా ఈ రోడ్డు అద్వానంగా ఉంది గోతులతో వాహన చోదకులు తరచు ప్రమాదాలకు గురయ్యేవారు ఈ రోడ్డులోనిత్యం వాహనాలు రద్దీ అధికంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయి ంచారు. రోడ్డు నిర్మాణ పనులు చేపట్ట డంతో ప్రజల సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశం

## - జిల్లా విద్యాశాఖ అధికారి జి అప్పారావు నాయుడు



**చోడవరం : మనం ప్రతినిధి ఫిబ్రవరి 04:** మండలంలోని సెకండరీ గ్రేడ్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుతో స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశానికి జిల్లా విద్యాశాఖాధికారి జి.అప్పారావు నాయుడు విచ్చేసి మాట్లాడుతూ,... ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటించాలని, ఉదయం 9గంటలకు ఉపాధ్యాయుల హాజరు, 9.30 కు విద్యార్థులు హాజరు ... లీప్ ఏప్ లో పూర్తి చేయాలన్నారు. గ్యారంటీ ఎఫ్.ఎల్.ఎన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, 75రోజుల ప్రణాళికను అనుసరించి ఫిబ్రవరి 15 నాటికి విద్యార్థుల స్థాయిలలో పురోగతి ఉండాలని, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు సక్రమంగా ఏర్పాటు చేసి నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థుల కు అందించేటట్లు కృషి చేయవలెనని తెలిపారు. ఫిబ్రవరి 9వ తారీఖు నుంచి నిర్వహించే ఫార్మేటివ్-4 పరీక్షలకు విద్యార్థులందరినీ సిద్ధం చేయాలని కోరారు. ఉపాధ్యాయులందరూ ఐ గాట్ కర్మయోగి ఆన్ లైన్ కోర్సులు కనీసం 50 పూర్తి చేయాలని కోరారు. పాఠశాలలో నిర్వహించవలసిన అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, ఎటువంటి అలసత్వం వహించవద్దని కోరారు. ఈ సందర్భంగా విధుల పట్ల నిర్లక్ష్యం వహించే ఉపాధ్యాయులపై శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అనంతరం మండలంలోని 14 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో 10వ తరగతి పై సమీక్ష సమావేశమును మండల విద్యాశాఖ అధికారి వారి కార్యాలయంలో నిర్వహించారు. జరిగింది . ప్రస్తుతం 10వ తరగతి విద్యార్థులలో ఎంతమంది ఏ ఏ గ్రేడుల్లో ఉన్నారో తెలిపే రికార్డులను,... పాఠశాలల వారీగా వ్యక్తిగతంగా పరిశీలించి సి,డి,గ్రేడులలో ఉన్న వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించవలసినదిగా సూచించారు. అనంతరం ప్రతి పాఠశాలలో అమలు జరుగుతున్న 100 రోజుల ప్రణాళిక రికార్డులను పాఠశాలల వారీగా తనిఖీలు చేశారు. అనంతరము ప్రతి పాఠశాలలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈ ఏడాది పది లో శతశాతం ఉత్తీర్ణతకు తీసుకుంటున్న చర్యలను పాఠశాలల వారీగా అడిగి, ఉత్తీర్ణత కోసం తగు ఆదేశాలు మరియు సూచనలు జారీ చేశారు. అనంతరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల గోవాడ హాస్టల్లో చదువుతున్న కొర్రా సిద్దు అను విద్యార్థి లాంగ్ ఆబ్సెంట్ గా గుర్తించి విద్యార్థి మరియు వారి తల్లిదండ్రులను మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి వారు ప్రత్యేకంగా మాట్లాడుతూ రెగ్యులర్ గా పాఠశాలకు వచ్చే ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో చోడవరం మండల విద్యాశాఖ అధికారి పాండురంగారావు, సింహాచలం, రామిరెడ్డి, వి.వి. శేషగిరి, నోడల్ ప్రధానోపాధ్యాయులు, సి.ఆర్.యమ్ .టిలు నాయుడు ,సరోజిని, భూలక్ష్మి, చంద్రిక, సుబ్రహ్మణ్యం, శిరీషా, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# త్రినాథస్వామి లేని లోటు తీరనిది

## నివాళులర్పించిన ఎమ్మెల్యే సుందరపు మాజీ ఎం పి పప్పల చలపతిరావు



**అచ్యుతాపురం-మనం ప్రతినిధి ఫిబ్రవరి 4:** మడుతూరు గ్రామ మునసబు మోటూరు త్రినాధ స్వామి లేని లోటు తీరనిది అని ఎలమంచిలి ఎమ్మెల్యే సుం దరపు విజయ్ కుమార్ మరియు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు అన్నారు. బుధ వారం త్రినాధ స్వామి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులులర్పించారు. త్రినాధ స్వామి మడుతూరు గ్రామ అభివృద్ధి కోసం నిత్య కష్ట పడేవారని గుర్తుచేసుకున్నారు. తెలుగుదేశం పార్టీలో నాతో పాటు సుధీర్ఘకాలం పని చేశాడు అని మాజీ ఎంపీ పప్పల చలపతిరావు అన్నారు. ఆయన ఆత్మ శాంతించాలని కోరుతూ నివాళులు అర్పిం చారు. వీరితో పాటుగా మం డల నాయకులు గ్రామస్థులు ఘన నివాళులు అర్పించారు.

# చోడవరం నియోజక వర్గంలో గ్రామీణ రోడ్లకు మహర్దశ

## - సుమారు రూ. 10.71 కోట్లుతో రోలుగుంట, చోడవరం మండలాల్లో రహదారులు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్



**చోడవరం : మనం ప్రతినిధి : ఫిబ్రవరి 04:** చోడవరం నియోజక వర్గంలో గ్రామీణ రోడ్లుకు మహర్దశ కలిగింది. ఎట్టికేలకు పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చోడవరం, రోలుగుంట మండలాల్లో గ్రామీణ రహదారులు ఏర్పాటుకు సుమారు రూ 10.71 కోట్లు విడుదల చేసినట్లు స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు బుధవారం మీడియాకు తెలియజేసారు. ఈ రహదారుల్లో చోడవరం - పి.ఎస్.పేట మీదుగా తిమ్మన్నపాలెం రోడ్డు కు 9.882 కిలో మీటర్లుకు గాను రూ.2.35కోట్లు, చోడవరం - తిమ్మన్నపాలెం వయా పోలేపల్లి వరకు ఆర్.ఈ.సి. రోడ్డు 9.020 కిలో మీటర్లుకు రూ. 2.76 కోట్లు, రాయపురాజుపేట - అంభేరుపురం రోడ్డు 5.876 కిలోమీటర్లుకు గాను రూ. 2.00 కోట్లు., రోలుగుంట మండలంలో శరభవరం - వయా కొంతలం బి.ఎన్.రోడ్డు కు 5.876 కిలో మీటర్లు కు గాను రూ. 2.00 కోట్లు, కేబి రోడ్డు - ఆర్.ఈ.సి. రోడ్డు వయా పెదమదీనా, గున్న0పూడి 9.230 కిలో మీటర్లు కు గాను రూ. 1.60 కోట్లు విడు దల ఆయినట్లు తెలిపారు. ప్రభుత్వ నిధులతో తక్షణమే గ్రామీణ రహదారులు ప్రారంభిస్తామని తెలియజేశారు.

# వారాడ - వేచలం రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



దేవరాపల్లి మనం ప్రతినిధి:దశాబ్ద కాలం నిరీక్షణ: గత పదేళ్లుగా ఈ రోడ్డు పూర్తిగా పాడైపోయి, పెద్ద పెద్ద గోతులతో దర్శనమిచ్చేది. దీనివల్ల ప్రయాణికులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడేవారు.ప్రమాదాల నివారణ: ఈ మార్గంలో నిత్యం వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. రోడ్డు అధ్వానంగా ఉండటంతో తరచూ చిన్నపాటి ప్రమాదాలు జరుగుతుండేవి. కొత్త రోడ్డుతో ఈ సమస్యకు పరిష్కారం లభించనుంది.ఎమ్మెల్యే చొరవ: మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి ప్రత్యేక చొరవ తీసుకుని, ఈ రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయించారు. శరవేగంగా పనులు: ప్రస్తుతం నిర్మాణ పనులు వేగవంతంగా జరుగు తున్నాయి. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు.

# బావనపాడు లో వైకాపా జెండా ఆవిష్కరించిన : తిలక్

**టెక్కలి జనవరి 04 మనం న్యూస్:** వైకాపా టెక్కలి నియోజకవర్గం ఇంచార్జ్ పేరాడ తిలక్ బుధవారం ఉదయం టెక్కలి నియోజకవర్గం, సంతబొమ్మాళి లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బావనపాడులో పేదలకు మహిళ లకు రగ్గులు పంపిణీచేశారు.ఈ కార్యక్ర మంలో జడ్పీటీసీ పాల వసంత రెడ్డి, సర్పం చులు మార్పు నాగభూషణం, జీరు బాబూ రావు,ఎంపీటీసీ బచ్చల సుధాకర్, మండల పరిశీలకులు చిన్ని జోగారావు యాదవ్,లోకేష్ ,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



# జీవీఎంసీ ప్రత్యేక బడ్జెట్ సమావేశానికి హాజరైన విష్ణుకుమార్ రాజు



**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం 11 గంటల నుంచి నిర్వహించిన జీవీఎంసీ సర్వసభ్య (ప్రత్యేక) బడ్జెట్ సమావేశం (2026--27)లో ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే, బీజేపీ ఫ్లోర్ లీడర్ పి. విష్ణుకుమార్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగర అభివృద్ధి సమతుల్యంగా సాగాలంటే అన్ని నియోజకవర్గాలకు సమానంగా నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. విశాఖపట్నం ఒక గొప్ప నగరమని, దీనిని మరింత అందంగా తీర్చిదిద్దుతూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కమిషనర్, మేయర్, కౌన్సిల్ సభ్యులు అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. అలాగే నగర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కార్పొరేటర్లకు గౌరవ వేతనం పెంచాలని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ ప్రతిపాదనకు సమావేశంలో హాజరైన కార్పొరేటర్లు హర్షం వ్యక్తం చేశారు. ఉత్తర నియోజకవర్గానికి చెందిన జీవీఎంసీ ఔట్సోర్సింగ్ ఉద్యోగి విద్యుత్ ఘాతంతో మృతి చెందిన ఘటనపై స్పందించిన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు , బాధిత కుటుంబాన్ని జీవీఎంసీ తరఫున ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే దొండపర్తిలోని జీవీఎంసీ కమ్యూనిటీ హాల్‌లో ఒక కార్యక్రమానికి హాజరైన సమయంలో పెచ్చులు పడి చెట్ల బాలకృష్ణ అనే వ్యక్తి వెన్నెముకకు (డిస్క్) తీవ్ర గాయమై సుమారు రూ. 8 లక్షల వరకు వైద్య ఖర్చులు అయ్యాయని పేర్కొంటూ, అతని ఫిజియోథెరపీ చికిత్సకు సహాయం అందించాలని మేయర్, కమిషనర్ దృష్టికి ఈ అంశాన్ని తీసుకువెళ్లినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక బడ్జెట్ సమావేశం నగర అభివృద్ధికి దోహదపడే కీలక నిర్ణయాలకు వేదికగా నిలిచిందని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు.

# వాడిగా మండల సర్వసభ సమావేశం



**పెదబయలు, మనం ప్రతినిది:** అల్లూరి సీతారామరాజు జిల్లా, పెదబయలు మండల కేంద్రంలో, మండల సర్వసభ సమావేశం, బుధవారం వాడిగా సాగింది. మండలంలో అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి జరుగుతుందని డివిజన్ పంచాయతీ అధికారి జయ ప్రకాశ్ అన్నారు. బొండా వరహాలమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని, పనులు జరుగుతున్నప్పుడు ఇంజినీర్లు పర్యవేక్షణ లేదని ప్రజాప్రతినిధులు మండి పడ్డారు. పీఎం జన్మన్ గృహ నిర్మాణాలలో అక్రమంగా లబ్ధిదారుల నుండి వసూళ్లు పాల్పడుతున్నారని సభ్యులు ఆరోపించారు. జామిగూడ, గిన్నెలకోట పంచాయతీలో వంతెనలు, గురుకులం పాఠశాల, పాఠశాల పన్నులు అసంపూర్తిగా ఉన్నాయని, ముఖ్యంగా వేసవికాలం వస్తుంది కావున ప్రతి గ్రామంలో త్రాగునీటి కొరత ఎక్కువగా ఉంటుందని, పంచాయతీలో బోర్ వెల్, గ్రావిటీ పథకాలు, జలజీవన్ మిషన్ పథకాలు వినియోగం లోకి తేవడానికి పంచాయతీలు బాధ్యత తీసుకోవాలని, మండల పరిషత్ అధికారి ఎల్ పూర్ణయ్య కోరారు. ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ కూడా బొంజుబాబు, వైస్ ఎంపీపీలు సోనే, కొర్ర రాజుబాబు, ఎస్ఐ వెంకటేష్, ఆర్ డబ్ల్యు ఎస్ డిఈఈ జగదీష్, మండల స్థాయి అధికారులు, మండల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.


# ఐఎఫ్ఆర్, మిలాన్ దృష్ట్యా 14 నుంచి 21 వరకు బోట్ల నిలుపుదల

## మత్స్యకారులతో అవగాహన నిర్వహించిన అధికారులు



**విశాఖపట్నం/మూలపాలెం, మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 04 :** ఇండియన్ నేవీ నిర్వహించనున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐ ఎఫ్ ఆర్)–మిలాన్ కార్యక్రమాల నేపథ్యంలో, మూలపాలెం గ్రామంలో మత్స్యశాఖ జేడీ లక్ష్మణరావు ఆధ్వర్యంలో మత్స్యకారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అధికారులు పలు అంశాలపై మాట్లాడారు. ఫిబ్రవరి 14 నుంచి 21 వరకు నేవీ బోట్లు నిలుపుదల చేసే సముద్ర ప్రాంతాల్లో చేపల వేట చేపట్టకుండా, అలాగే బోట్లు సంచరించకుండా సహకరించాలని మత్స్యకారులకు విజ్ఞప్తి చేశారు. భద్రతా కారణాల దృష్ట్యా నేవీ సూచనలను కచ్చితంగా పాటించాలన్నారు. బీచ్‌లు, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సూచించారు. మత్స్యశాఖ జేడీ పి. లక్ష్మణ రావు, ఎఫ్.డి.ఓ. మురళీ, మెరైన్ పోలీసు బి.కె.వి. ప్రసాద్, శ్రీనివాస్, నేవీ అధికారులు మధుసూదన్, సునీల్ పాల్గొన్నారు.

# మురళీమోహన్‌కు గంటా అభినందన



**విశాఖపట్నం, మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 4:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల పద్మశ్రీ ప్రకటించిన ప్రముఖ సినీ నటుడు, నిర్మాత మాగంటి మురళీమోహన్ ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందించారు. హైదరాబాద్‌లో బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ సినీరంగానికి సుదీర్ఘ కాలం సేవలందించిన మురళీమోహన్ కు పద్మశ్రీ ప్రకటించడం తెలుగు సినీ పరిశ్రమను గౌరవించుకోవడమేనన్నారు. క్రమశిక్షణకు మారుపేరైన మురళీమోహన్ ప్రస్థానం అందరికీ ఆదర్శనీయమని తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ మనందరి బాధ్యత


## -సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ సురేష్



**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 4, మనం న్యూస్:** రోడ్డు ప్రమాదాల నివారణ మనందరి బాధ్యత అని స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ సురేష్ అన్నారు. మండలంలోని కించుమండ వారపు సంతలో రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎల్ సురేష్ మాట్లాడుతూ వాహన డ్రైవర్లు ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అధిక వేగం, అధిక లోడుతో వాహనాలు నడపరాదని చెప్పారు. అంతే కాకుండా ద్వి చక్ర వాహన దారులు తప్పనిసరిగాహెల్మెట్ (శిరోముండనం) ధరించాలని చెప్పారు. ఆలాగే సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వివిధ పేర్లతో వాట్సప్ గ్రూపుల్లో వచ్చే లింకులను ఓపెన్ చేయవద్దని సూచించారు. అలా వచ్చిన లింకులు ఓపెన్ చేయడం వల్ల మీ యొక్క వ్యక్తిగత సమాచారం సైబర్ నేరాగల్లా చేతికి వెళ్లి మోసపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహన దారులు, ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం దృష్టికి నియోజకవర్గ సమస్యలు

## చంద్రబాబును కలిసిన పప్పల చలపతిరావు,పీలా సందీప్





**అచ్యుతాపురం–మనం ప్రతినిధి ఫిబ్రవరి 4:** నియోజకవర్గ ముఖ్య సమస్యలను ఏపీ సీఎం చంద్రబాబు దృష్టికి మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, పీలా సందీప్ తీసుకెళ్లారు. బుధవారం సీఎం చంద్రబాబును ఇరువురు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారుల విస్తరణ, తాగునీటి సమస్యలు, సాగునీటి వనరుల మెరుగుదల, పరిశ్రమల స్థాపన వంటి కీలక అంశాలను మాజీ ఎంపీ పప్పల చలపతిరావు సీఎంకు వివరించారు. అలాగే సెజ్ పరిశ్రమల్లో స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని జనసేన నాయకుడు పీలా సందీప్ ముఖ్యమంత్రిని కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలపై సీఎం చంద్రబాబు సానుకూలంగ స్పందించినట్లు తెలిపారు. ప్రభుత్వ సహకారంతో ఎలమంచిలి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని పప్పల చలపతిరావు స్పష్టం చేశారు.

# పొందూరు ఖద్దరుకు మహర్దశ..

## రూ. 100 కోట్లతో క్లస్టర్ యూనిట్

**స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కూన రవికుమార్**
**వేలాది మందికి ఉపాధి లక్ష్యంగా భారీ ప్రాజెక్టు**





**మనం పొందూరు:** పొందూరు ఖద్దరుకు ఉన్న చారిత్రక విశిష్టతను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆమదాలవలస శాసనసభ్యులు, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ స్పష్టం చేశారు. సుమారు రూ. 100 కోట్ల భారీ వ్యయంతో ఏర్పాటు కానున్న ఈ క్లస్టర్ యూనిట్ ద్వారా ఆ ప్రాంత రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఖాదీ-ఖద్దర్ క్లస్టర్ యూనిట్ ఏర్పాటు కోసం కేటాయించిన స్థలాన్ని ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. నియోజకవర్గ పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పొందూరు ఖద్దరుకు గ్లోబల్ గుర్తింపు తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి, 'జీఐ' ట్యాగ్ సాధించడంలో కీలక పాత్ర పోషించామని గుర్తుచేశారు. ఇప్పుడు రూ. 100 కోట్లతో ఏర్పాటు చేయనున్న క్లస్టర్ ద్వారా ఆధునిక సాంకేతికతను జోడించి ఖాదీ ఉత్పత్తుల తయారీ, శిక్షణ, మార్కెటింగ్‌లను ఒకేగొడుగు కిందకు తీసుకురానున్నట్లు వివరించారు. ఈ యూనిట్ అందుబాటులోకి వస్తే వేలాది మంది స్థానిక మహిళలకు, కార్మికులకు, యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. స్థల విస్తీర్ణం, మౌలిక సదుపాయాలు, విద్యుత్, నీటివసతులు, రహదారి అను సంధానంపై అధికారులతో సమీక్షించిన ఆయన, పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగానే ఈ క్లస్టర్ మంజూరైందని, ఇది స్థానిక ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లలో కొత్త గుర్తింపునిస్తుందని స్పష్టం చేశారు. క్లస్టర్ యూనిట్ నిర్మాణ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అధికారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ విభాగం ఉన్నతాధికారులు, కూటమికి చెందిన స్థానిక నాయకులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అటెండర్ కుమార్తె నుంచి గెజిటెడ్ అధికారిణి స్థాయికి గిరిజన ఆణిముత్యం


**విజయశాంతి విజయగాథకు ఘన సన్మానం**
**తహసీల్దార్ కార్యాలయంలో అభినందనలు తెలిపిన అధికారులు**



**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 4 మనం ప్రతినిధి :** కష్టపడితే అసాధ్యం ఏదీ లేదని నిరూపిస్తూ సాధారణ కుటుంబం నుంచి వచ్చి గ్రూప్-2లో విజయం సాధించిన రెడ్డి విజయశాంతికి జీకేవీది తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. తహసీల్దార్ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న రెడ్డి ధర్మయ్య కుమార్తె అయిన విజయశాంతి సహాయ సెక్షన్ అధికారిగా ఎంపిక కావడం కార్యాలయ సిబ్బంది, స్థానికుల్లో ఆనందాన్ని నింపింది.ఈ సందర్భంగా తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు మాట్లాడుతూ, పరిమిత వనరుల మధ్య పట్టుదలతో చదివి లక్ష్యాన్ని చేరుకోవడం నిజంగా అభినందనీయమని అన్నారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధమై విజయం సాధించడం ఇతర యువతకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. విజయశాంతి సాధించిన ఫలితం కేవలం వ్యక్తిగత విజయం మాత్రమే కాకుండా మొత్తం ప్రాంతానికి గర్వకారణమని తెలిపారు.విజయశాంతి తండ్రి ధర్మయ్యను ప్రత్యేకంగా అభినందిస్తూ, కుమార్తె విద్యకు ఆయన అందించిన ప్రోత్సాహం ప్రశంసనీయమన్నారు. పిల్లల కలలను నమ్మి ప్రోత్సహిస్తే వారు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఈ విజయం చాటిచెప్పిందని పేర్కొన్నారు.సన్మాన కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బందితో పాటు ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొని విజయశాంతికి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.గ్రామీణ నేపథ్యంలో పెరిగినా సంకల్పం, కృషి ఉంటే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని విజయశాంతి విజయగాథ మరోసారి స్పష్టం చేసింది. ఈ విజయం ప్రాంత యువతలో పోటీ పరీక్షలపై ఆసక్తి పెంచి, ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయడానికి ప్రేరణ కలిగిస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

## వంచుల గ్రామంలో వెల్‌నెస్ సెంటర్, సచివాలయం తనిఖీ చేసిన ఎంపీడీవో

**సిబ్బంది పనితీరుపై సమీక్ష ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశాలు**



గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 4 మనం ప్రతినిధి :మండల అభివృద్ధి అధికారి రమణ బాబు బుధవారం వంచుల గ్రామాన్ని సందర్శించి గ్రామ వెల్‌నెస్ సెంటర్ మరియు గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడి సిబ్బంది పనితీరును సమీక్షిస్తూ, ప్రభుత్వ సేవలు ప్రజలకు సమయానికి మరియు పారదర్శకంగా అందేలా కృషి చేయాలని సూచించారు.వెల్‌నెస్ సెంటర్‌లో అందిస్తున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యత, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించిన ఎంపీడీవో, గ్రామస్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సేవలు అందేలా సిద్ధంగా ఉండాలని తెలిపారు.అనంతరం గ్రామ సచివాలయాన్ని పరిశీలించిన ఆయన, ప్రజలు వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చినప్పుడు ఆలస్యం లేకుండా సేవలు అందించాలని పేర్కొన్నారు. రికార్డుల నిర్వహణ, పథకాల అమలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలలో నిర్లక్ష్యం సహించబోదని స్పష్టం చేశారు.ప్రభుత్వం ప్రజలకు చేరువ కావాలంటే గ్రామ స్థాయిలో పనిచేసే సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో అన్నారు. ప్రతి ఉద్యోగి క్రమశిక్షణతో పనిచేస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ తనిఖీతో గ్రామంలో ప్రభుత్వ సేవలు మరింత మెరుగుపడతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయండి

**- చింతూరు ఐటీడీఏ పీవో దృష్టికి మండల కేంద్రంలోని పలు సమస్యలు**
**- ఎపాక వై.కా.పా యువజన నాయకులు**



చింతూరు మనం న్యూస్: పోలవరం జిల్లా,చింతూరు రెవెన్యూ డివిజన్ లో బుధవారం ఐ.టి.డి.ఏ కార్యాలయం గ్రీవెన్స్ నందు సబ్ కలెక్టర్,ఐ.టి.డి.ఏ పి.ఓ శుభం నొక్వాల్ దృష్టికి ఎటపాక మండల కేంద్రానికి సంబంధించి ఎస్సీ కుటుంబాలకు స్మశాన వాటిక కు భూమి కేటాయించాలని, ప్రజా ఆరోగ్య దృశ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని దీనితోపాటు ఫైర్ స్టేషన్ ఒక బ్యాంకు కూడా ఏర్పాటు చేయాలని గొల్లపల్లి శివ బాబు,గజ్జల శ్రీనివాస్, దాసరి నరేష్ విన్నవించారు. మండలంలో పలుచోట్ల ఇసుక అక్రమ రవాణా దారులు అక్రమ ర్యాంపులు ఏర్పాటు చేసి ఇసుక అక్రమ రవాణా చేయుచున్నారని అక్రమ ర్యాంపులకు కందకాలు కొట్టిచ్చి తాత్కాలిక చర్యలు కాకుండా అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా గుండాల ర్యాంపు నుంచి తెలంగాణ ప్రాంతానికి అనుమతులు లేకుండా ప్రతి రోజు ఇసుక రవాణా చేస్తున్న అక్రమ రవాణాదారులపై కఠిన చర్యలు తీసుకుని పూర్తిస్థాయిలో అడ్డుకోవాలని కోరారు. ఈ విషయాలు పై స్పందించిన పి.ఓ తప్పకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు స్మశాన వాటికకు స్థలం కేటాయింపుకు కృషి చేస్తానని తెలియజేశారు. అంతేకాక అక్రమ ఇసుక రవాణా పై గతంలో నే ఉన్నతాధికారులకు మరియు మండల అధికారులకు ఇసుక అక్రమ రవాణా దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.పి.ఓని కలిసిన వారిలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు గొల్లపల్లి శివ బాబు, ఎటపాక మండల ప్రధాన కార్యదర్శి,దాసరి నరేష్, మండల యువజన నాయకులు,గజ్జెల శ్రీనివాస్ బత్తుల మహేష్, సంఘం బాలు గుమ్మడి నరసింహారావు ఉన్నారు.

## 6 న రగ్బీ జిల్లాస్థాయి బాలికల జట్టు ఎంపిక



**అచ్యుతాపురం మనం ప్రతినిధి ఫిబ్రవరి 4:** ఈ నెల 6న భోగాపురం మైదానంలో రగ్బీ జిల్లా స్థాయి బాల బాలికల జట్టు ఎంపిక ప్రక్రియ చేపడుతున్నట్లు జిల్లా అధ్యక్షులు కుంద్రపు వెంకునాయుడు,డాక్టర్ జగదీష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఎంపికకు 01-01-2013 నుండి 2015 సంవత్సరంలో జన్మించిన వారు అర్హులుగా ప్రతిపాదించారు.ఎంపికలో ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేసి ఈ నెలలో 13,14 న గుంటూరులో జరగబోయే రాష్ట్ర స్థాయి రగ్బీ ఛాంపియన్ షిప్ పోటీలకు అనకాపల్లి జిల్లా తరపున ప్రాతినిధ్య వహిస్తారని ఉపాధ్యక్షులు రెడ్డి చిరంజీవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ధర్మిరెడ్డి వెంకట్ తెలియజేశారు.

## విశాఖలో బార్లకు నేడే లక్కీ డ్రా

**విశాఖ మనం ప్రతినిధి ఫిబ్రవరి 4:** విశాఖలో 27 బార్ల లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి లాటరీని నేడు ఎవీ=ణూా చిల్డ్రన్స్ ఏరినాలో నిర్వహించనున్నారు. 52 బార్లకు నోటిఫికేషన్ విడుదల చేయగా 108 దరఖాస్తులు వచ్చాయి. ఒక బారు లైసెన్స్‌కు 4 దరఖాస్తులు వచ్చినపుడే లక్కీ డ్రా నిర్వహిస్తారు. 27 మద్యం బార్లకు మాత్రమే 4 చొప్పున దరఖాస్తులు వచ్చాయి. వీటి ద్వారా రూ.22 కోట్లు ఆదాయం లభించిందని ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ ఆర్.ప్రసాద్ తెలిపారు.

# గుల్లాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులు పట్టివేత

విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 4 పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ప్రహల్లాదపురం నూకాంబిక దేవాలయం సమీపంలోని బహిరంగ ప్రదేశంలో గుల్లాట జూదం జరుగుతున్నట్లు నమ్మదగిన సమాచారం అందింది.సమాచారం మేరకు, పెందుర్తి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏ ఎస్ ఐ బి.కాళీ ప్రసాద్ , సిబ్బంది తో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని తనిఖీలు నిర్వహించారు.పోలీసులు అక్కడికి చేరుకున్న సమయంలో, కొంతమంది వ్యక్తులు బహిరంగ ప్రదేశంలో గుల్లాట ఆటను డబ్బులు పందెంగా పెట్టి జూదం ఆడుతూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకున్నారు. పెతకంసెట్టి శ్రీనివాసరావు (43 ), పెందుర్తి గుడిసి కోటి (22.), పెందుర్తి గుణుపురి రమేష్ (35.), పెందుర్తి లను అదుపులోకి తీసుకొనీ,గుల్లాట ఆటకు ఉపయోగించిన ఫ్లెక్సీ పటం ఆరు గుళ్ల లెదర్ డొక్కు నగదు రూ. 1,100/-స్వాధీన పరుచుకున్నారు.డబ్బులు పందెంగా పెట్టి గుల్లాట ఆటను ఆడటం ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ ప్రకారం నేరమైనందున, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందనీ.కేసుకు సంబంధించిన



దర్యాప్తు కొనసాగుతున్నదని పోలీసులు తెలిపారు. పోలీసుల హెచ్చరిక:బహిరంగ ప్రదేశాల్లో జూదం, గుల్లాట వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని పెందుర్తి పోలీసులు హెచ్చరించారు.

# రేషన్ దుకాణాలపై తహసీల్దార్ తనిఖీలు రొంపుల, దేవరపల్లి గ్రామాల్లో స్టాక్ పరిశీలన



## -కార్డుదారులతో ముఖాముఖి -ఐవిఆర్ఎస్ వ్యవస్థపై అవగాహన

**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 4 మనం ప్రతినిధి :** ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా కొనసాగించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ అన్నాజీ రావు రొంపుల,దేవరపల్లి గ్రామాల్లోని రేషన్ దుకాణాలపై ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా దుకాణాల్లో అందుబాటులో ఉన్న బియ్యం, చక్కెర, పప్పులు తదితర నిత్యావసర సరుకుల నిల్వలను సవివరంగా పరిశీలించి స్టాక్ రిజిస్టర్లు, పంపిణీ వివరాలను ధృవీకరించారు. అనంతరం అక్కడికి వచ్చిన రేషన్ కార్డుదారులతో తహసీల్దార్ నేరుగా మాట్లాడి సరుకుల నాణ్యత, పంపిణీ సమయపాలన, కొలతల సరైనత వంటి అంశాలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఎటువంటి అక్రమాలు, ఆలస్యం లేదా నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా డీలర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హెచ్చరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సరుకులు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా స్వయంచాలక ధ్వని స్పందన వ్యవస్థ (ఐవిఆర్ఎస్) ఫీడ్‌బ్యాక్ విధానం గురించి కార్డుదారులకు వివరంగా తెలియజేశారు. ప్రభుత్వ సేవలపై ఫోన్ ద్వారా వచ్చే కాల్స్‌కు నిజాయితీగా స్పందించడం ద్వారా సేవల లోపాలను గుర్తించి సరిదిద్దుకోవడం సాధ్యమవుతుందని చెప్పారు. ప్రజల అభిప్రాయాలు ప్రభుత్వానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతతో స్పందించాలని కోరారు.ప్రజలకు అందాల్సిన రేషన్ సరుకులు ఎటువంటి అంతరాయం లేకుండా, నిబంధనల ప్రకారం అందేలా అధికారుల పర్యవేక్షణ నిరంతరం కొనసాగుతుందని తహసీల్దార్ తెలిపారు.గ్రామ స్థాయిలో వ్యవస్థ బలోపేతం అయితేనే ప్రభుత్వ సంక్షేమ పథకాల అసలు లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు.ఈ మెరుపు తనిఖీలతో రేషన్ దుకాణాల పనితీరు మరింత మెరుగుపడటంతో పాటు కార్డుదారుల్లో విశ్వాసం పెరుగుతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ప్రజా పంపిణీ వ్యవస్థను పారదర్శకంగా ఉంచేందుకు అధికారులు చేపడుతున్న చర్యలు అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు.

# శ్రీకాకుళం నగర సంఘం అధ్యక్షుడికి దక్కిన గౌరవం

## ఏపిఎఫ్ సిసిఐ జిల్లా చైర్మన్ గా కోరాడ హరగోపాల్



**టెక్కలి జనవరి మనం న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త, శ్రీకాకుళం కళింగ కోమటి సంఘం అధ్యక్షుడు కోరాడ హరగోపాల్ కు గౌరవం దక్కింది. ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ( ఏపిఎఫ్ సిసిఐ) శ్రీకాకుళం జిల్లా చైర్మన్ గా కోరాడ హరిగోపాల్ , సెక్రెటరీగా నటుకుల మోహన్ లు నియమితులయ్యారు. వీరికి ఏపీఎఫ్ సిసిఐ రాష్ట్ర అధ్యక్షులు వక్కలగడ్డ భాస్కరరావు సర్టిఫికెట్లను అందజేశారు. ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నరసరావుపేటలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, కళింగ వైశ్య పెద్దలు రాష్ట్ర నలుమూలల నుంచి అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ ఎఫ్ సి సి ఐ జిల్లా చైర్మన్గా శ్రీకాకుళం నగరానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త కోరాడ హరగోపాల్‌ను , సెక్రెటరీగా నటుకల మోహన్‌ను నియమించారు. వీరిద్దరి నియా మకాలకు సంబంధించిన సర్టిఫికెట్లను రాష్ట్ర అధ్యక్షులు వక్కలగడ్డ భాస్కరరావు అందజేశారు. ఏపీ ఎఫ్‌సిసి ఐ శ్రీకాకుళం జిల్లా చైర్మన్ తనను నియమించినందుకు కోరాడ హరిగోపాల్ కృతజ్ఞతలు తెలియజేశారు. కోరాడ హరగోపాల్ వ్యాపార వర్గాల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం కృషి చేస్తున్నారు. శ్రీకాకుళం మార్కెట్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. హోల్ సేల్ డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ ప్రతినిధిగా ఉన్నారు. కళింగ కోమటి సంఘం శ్రీకాకుళం నగర అధ్యక్షుడిగా ఆయన పనిచేస్తున్నారు. వ్యాపార వర్గాలతో అనునిత్యం కలిసి పని చేసే ఆయనకి ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ శ్రీకాకుళం జిల్లా చైర్మన్ అవకాశం దక్కింది. చైర్మన్‌గా నియమితులైన కోరాడ హరగోపాల్‌కు సోషల్ మీడి యాలో, వాట్సాప్ గ్రూపులో కళింగ వైశ్య సంఘ కార్యవర్గ సభ్యులు ప్రముఖులు, ప్రముఖ వ్యాపారవేత్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నిందితునికి ఒక ఏడాది ఎనిమిది నెలలు జైలు శిక్ష

**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి :** దొంగతనం కేసులో నిందితునికి ఒక ఏడాది ఎనిమిది నెలలు జైలు శిక్ష విధిస్తూ 11వ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఏ రమేష్ ఆదేశాలు జారీ చేశారు. అగనంపూడి కి చెందిన తాడిపూడి శంకర్ (40) ఇల్లు బద్దలు కొట్టడం మరి దొంగతనాలు చేస్తున్నందుకు న్యాయమూర్తి శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.2019 ఆగస్టు 2న, బాధితురాలు రెబాక వద్దకు వెళ్లి, మరుసటి రోజు ఒక కార్యక్రమంలో పాల్గొని, తిరిగి వచ్చినప్పుడు, పగిలిన కిటికీలు , దొంగిలించబడిన బంగారు ఆభరణాలు కనిపించాయి. ఇ., అగనంపూడిలోని ఆమె ఇంట్లోని ఐరన్ సేఫ్‌లో ఎత్తు గొలుసు, చెవి స్టడ్స్, నెక్లెస్ చోరీకి గురికావడంతోబాధితురాలు యంద్ర సత్యవతి అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ ఈశ్వర్‌రావు దర్యాప్తు చేసి చార్జిషీట్ దాఖలు చేశారు. సీనియర్ అసిస్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎల్ జేజే మృణాళిని దేవి ఐపీసీ సెక్షన్ 380 ఎన్ 411 కింద నేరాన్ని సహేతుకమైన సందేహం లేకుండా నిరూపించారు. దీంతో న్యాయమూర్తి ముద్దాయికి ఒక ఏడాది ఎనిమిది నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

# బిసివై పార్టీ తూర్పు గోదావరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా కృష్ణ దుర్గా ప్రసాద్ యాదవ్



**పాయకరావుపేట,ఫిబ్రవరి 4 మనం :** భారత చైతన్య యువజన (బిసివై) పార్టీ తూర్పు గోదావరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా కాకినాడ జిల్లా, తుని మండలం, మరువాడ గ్రామానికి చెందిన వైబోయిన కృష్ణ దుర్గా ప్రసాద్ యాదవ్ ను ఆ పార్టీ అధిష్టానం నియమించింది. బిసివై పార్టీ అధినేత బొడే రామచంద్ర యాదవ్ ఆదేశాల మేరకు పార్టీ అధిష్టానం కృష్ణ ప్రసాద్ యాదవ్ ను ఎంపిక చేసింది. ఈ సంధర్భంగా బుధవారం వైబోయిన కృష్ణ దుర్గ ప్రసాద్ యాదవ్ స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ... నాపై ఎంతో నమ్మకం ఉంచి తనకు ఈ పదవికి ఎంపిక చేసిన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతం కోసం కష్టపడి పనిచేస్తూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని చెప్పారు.

# ఉజ్వల గ్యాస్ లబ్ధిదారుల నుండి అక్రమ వసూళ్లు

## - గ్యాస్ ఏజెన్సీ లైసెన్స్ సస్పెండ్!!



**విశాఖపట్నం (కలెక్టరేట్) మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 04:** ఉజ్వల పథకం కింద ఉచితంగా అందజేయాల్సిన ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్ల కోసం లబ్ధిదారుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న రత్న హెచ్.పి గ్యాస్ ఏజెన్సీపై జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు తీసుకుంది. విశాఖపట్నం జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి. ఈ మేరకు గ్యాస్ ఏజెన్సీ యొక్క ఫారం-బి లైసెన్స్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.పెదగంట్యాడ మండలంలోని సిద్దేశ్వరం వద్ద గల సదరు ఏజెన్సీ సిబ్బంది, ఉచిత గ్యాస్ కనెక్షన్ల పేరుతో ఒక్కో లబ్ధిదారుడి నుండి సుమారు రూ. 1500/- వరకు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు అందాయి. అధికారుల తనిఖీల్లో ఈ అక్రమ వసూళ్లు నిజమేనని తేలింది. ఇది గ్యాస్ సరఫరా నియంత్రణ ఉత్తర్వులు - 2000 నిబంధనలకు మరియు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల మార్గదర్శకాలకు విరుద్ధమని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.

**వినియోగదారులకు సూచనలు:** సదరు ఏజెన్సీ సస్పెన్షన్ కాలంలో వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా వారిని సమీపంలోని ఇతర గ్యాస్ ఏజెన్సీలకు అనుసంధానం చేయాలని అధికారులను ఆదేశించారు.ఉజ్వల గ్యాస్ కనెక్షన్ పొందడానికి లేదా ఇంటి వద్ద డెలివరీ చేసే బాయ్స్‌కు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే కలెక్టర్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు 0891-2590100, 0891-2590102కు ఫిర్యాదు చేయాలని సూచించారు.